నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 3 | సంచిక: 180 | బుధవారం, 23 అక్టోబర్, 2024 | పేజీలు - 8 | వెల : 3/-







## పిడుగుపాటు బాధిత కుటుంబాలకు పరిహారం



- 16 కుటుంబాలకు రూ.96 లక్షలు విడుదల చేసిన ప్రభుత్వం
- విడుదల చేసిన విపత్తుల నిర్వహణ శాఖ
- 2022 నుంచి 16 మంది ఎక్స్‌గ్రేషియా పెండింగ్
- ఒక్కొక్కరికి 6 లక్షల చొప్పున మంజూరు



## ధరణి పోర్టల్ నిర్వహణ
# ఎన్ఐసీకి అప్పగింత

- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం
- ధరణి పోర్టల్ నిర్వాహణను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.
- ధరణి పోర్టల్ నిర్వాహణ బాధ్యతలను మూడేళ్ల పాటు ఎన్ఐసీకి అప్పగిస్తున్నట్టు ఉత్తర్వుల్లో రేవంత్ రెడ్డి సర్కార్ పేర్కొంది.




సంచలన నిర్ణయాలతో పాలనలో దూసుకుపోతున్న రేవంత్ రెడ్డి సర్కార్.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ నిర్వాహణ బాధ్యతలను.. ఎన్ఐసీ (నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్) కి అప్పగిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు టెరాసిస్ ప్రైవేటు సంస్థ నిర్వహిస్తున్న ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్ఐసీకి కి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది.

## అడ్వాణికి బీజేపీ యాక్టివ్ మెంబర్‌షిప్



న్యూఢిల్లీ: బీజేపీ అగ్రనేత లాల్ కృష్ణ అడ్వాణి కి పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని మంగళవారంనాడు అందజేశారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పురందీశ్వరి సహా పార్టీ సీనియర్ నేతలు అడ్వాణీ నివాసానికి చేరుకుని ఆయనకు పార్టీ యాక్టివ్ మెంబర్‌షిప్ అందజేశారు. గౌరవసూచకంగా ఆయనను సన్మానించారు.

## తెలంగాణలో కొత్త
# అసెంబ్లీ భవనం

- నిజాం రాజసం ఉట్టిపడేలా మంత్రి కీలక ప్రకటన
- నిజాం నిర్మించిన నిర్మాణాల తరహాలోనే.. రాజసం ఉట్టిపడేలా అసెంబ్లీ భవనాలు నిర్మించనున్నట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు
- 49 కోట్ల రూపాయలతో అసెంబ్లీని అద్భుతంగా నిర్మించనున్నట్టు మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.

## 'కేటీఆర్.. మీ ఇద్దరివి ఆ వీడియోలు బయటపెట్టమంటావా?

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.
- కేటీఆర్ తమపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని రఘునందన్ రావు మండిపడ్డారు.
- మొదట మూసీ శుద్ధీకరణ పేరుతో మార్కింగులు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని..
- అందుకు సంబంధించిన వీడియోలు బయటపెట్టమంటావా అంటూ రఘునందన్ రావు నిలదీశారు.





## 150కి పైగా ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దు

### దానా తుపాను ఎఫెక్ట్

- కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన తూర్పు రైల్వే
- కోల్‌కతా ఎయిర్‌పోర్ట్ అలర్ట్..

'దానా' తుపాను తీరం దాటనున్న నేపథ్యంలో ప్రయాణీకుల భద్రత నిమిత్తం 150కి పైగా ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేస్తున్నట్టు ఇండియన్ రైల్వేస్ ప్రకటించింది. రద్దు చేసిన రైళ్లన్నీ అక్టోబర్ 23 నుంచి 25 తేదీల మధ్య ఆగ్నేయ రైల్వే (సౌత్ ఈస్టర్న్ రైల్వే) పరిధిలో నడవనున్నాయని వివరించింది.

మిగత 2 లో

# విద్యార్థులు ఎగిరిగంతేసే వార్త

- ఇక ఆ కష్టాలు తీరినట్టే
- విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ఫుట్ బోర్డులపై ప్రమాదకరంగా వేలాడుతూ ప్రయాణిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి
- విద్యార్థులు, పలువురు రాజకీయ నేతలు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌కు లేఖలు రాస్తున్నారు.
- ఈ విషయంపై ఎండీ సజ్జనార్ స్పందించారు.
- విద్యార్థుల రద్దీకి అనుగుణంగా.. ఆయా మార్గాల్లో ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచనున్నట్టు సజ్జనార్ హామీ ఇచ్చారు.



## యూట్యూబర్ హర్షసాయికి ట్విస్ట్ ఇచ్చిన హైకోర్టు..!

- యూట్యూబర్ హర్షసాయిపై లైంగిక దాడి విషయంలో కేసు నమోదుకాగా.
- ఇప్పటికీ పరారీలో ఉండటం గమనార్హం.
- తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.
- బాధితురాలు కూడా ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు
- ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను అక్టోబర్ 25వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.



# ధరణి పోర్టల్ నిర్వహణ ఎన్ఐసీకి అప్పగింత

అయితే.. మూడేళ్ల పాటు ఈ పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్ఐసీకి అప్పగిస్తూ ఒప్పందం చేసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎన్ఐసీ పనితీరు బాగుంటే మరో రెండేళ్లు నిర్వహణ బాధ్యతలను పొడిగించ్చుకునే వెసులుబాటును కూడా కల్పిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను ఎన్ఐసీకి నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది పూర్తి స్థాయిలో బదలాయించనుందని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు ప్రక్రియను ప్రభుత్వం ఇటీవే పూర్తిచేసింది. ఇక పేరు మార్చటమే తరువాయిగా తెలుస్తోంది. ధరణి పోర్టల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా.. దాదాపు పరిష్కరించినట్టు తెలుస్తోంది. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలిపోయినట్లు అధికారులు చెప్తున్నారు. కాగా.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ ధరణి పోర్టల్‌ను తీసుకురాగా.. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని రాజకీయ పార్టీల నేతలు.. భూములు ఆక్రమించుకున్నారంటూ ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. మరోవైపు.. భూతగాదాలు కూడా పెరిగిపోయాయని.. వాటికి సంబంధించిన వివాదాలు గుట్టుగుట్టలుగా పెండింగ్‌లో పడ్డాయంటూ విమర్శలు వచ్చాయి. కాగా.. ఈ ధరణి పోర్టల్ నిర్వాహణను ప్రైవేటు సంస్థకు ఇవ్వటం ద్వారా.. ప్రజలకు సంబంధించిన సమాచారానికి గోప్యత లేకుండా పోయిందని.. దీని వల్ల చాలా అక్రమాలకు ధరణి పోర్టల్ కారణమైందంటూ ఆరోణపలు వెల్లువెత్తాయి. అయితే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని బంగాళఖాతంలో కలిపేస్తామంటూ ఎన్నికల్లో ప్రచారం చేసిన విషయం తెలిసిందే. కాగా.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ధరణి పోర్టల్ నిర్వాహణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటికే పెండింగ్ ఉన్న వివాదాలను పరిష్కరించే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే.. ధరణి పోర్టల్ నిర్వాహణను ఎన్ఐసీకి అప్పగించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది.

# విద్యార్థులు ఎగిరిగంతేసే వార్త

తెలంగాణలో విద్యార్థులకు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తీపికబురు వినిపించారు. విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ఫుట్ బోర్డుపై వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో.. సజ్జనార్ కీలక ప్రకటన విడుదల చేశారు. అయితే.. టీజీఎస్ ఆర్టీసీకి చెందిన ఒక బస్సులో కొందరు విద్యార్థులు ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తోన్న దృశ్యాలు సోషల్ మీడియా ద్వారా యాజమాన్యం దృష్టికి వచ్చాయని సజ్జనార్ తెలిపారు. రాష్ట్రంలో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉంటోందని పేర్కొన్న సజ్జనార్... రద్దీకి అనుగుణంగా బస్సులను ఎప్పటికప్పుడు ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంచుతున్నారని చెప్పుకొచ్చారు. అయినా కొన్ని రూట్లలో విద్యార్థుల రద్దీ విపరీతంగా ఉంటున్న విషయం సంస్థ దృష్టికి వచ్చిందని సజ్జనార్ తెలిపారు. ఈ నేపథ్యంలో.. రద్దీ ఎక్కువగా ఉండే ఆయా రూట్లలో బస్సుల సంఖ్యను పెంచాలని యాజమాన్యం ఇప్పటికే నిర్ణయించినట్టు సజ్జనార్ స్పష్టం చేశారు. ఆ దిశగా చర్యలు కూడా తీసుకుంటున్నట్టు చెప్పుకొచ్చారు. విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం కట్టుబడి ఉందన్నారు. ప్రతి రోజు లక్షలాది మంది విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లోనే తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారని వివరించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఇబ్బందుల్లేకుండా తగినన్ని బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని సజ్జనార్ మరోసారి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే.. తమ వ్యక్తిగత భద్రతను దృష్టిలో పెట్టుకుని ఫుట్ బోర్డు ప్రయాణం చేయకుండా సహకరించాలని విద్యార్థులకు కూడా సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేసిన ఈ ప్రకటనతో.. విద్యార్థులకు ఫుట్ బోర్డు ప్రయాణం కష్టాలు తీరనున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ సజ్జనార్ అన్నట్టుగా విద్యార్థుల రద్దీని బట్టి బస్సు సర్వీసులు నడిపిస్తే.. విద్యార్థులకే కాకుండా సాధారణ జనానికి కూడా ఉపశమనం లభించే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ప్రమాదకరంగా ఫుట్‌బోర్డుపై వెళ్తున్న వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతుండగా.. వీటిపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. బస్సుల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఇలా ఫుట్‌బోర్డుపై ప్రమాదకరంగా ప్రయాణించాల్సి వస్తుందని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలని.. విద్యార్థులు రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను హరీష్ రావు కోరారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.

# 150కిపైగా ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దు

రద్దైన రైళ్ల జాబితాలో హౌరా-సికింద్రాబాద్ ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, కామాఖ్య-యశ్వంత్‌పూర్ ఏసీ ఎక్స్‌ప్రెస్, హౌరా-పూరీ శతాబ్ది ఎక్స్‌ప్రెస్, హౌరా-భువనేశ్వర్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్, హౌరా-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు పలు రైళ్లు ఉన్నాయి. పరిస్థితి ప్రతికూలంగా ఉంటే మరికొన్ని రైళ్లను కూడా రద్దు చేసే అవకాశం ఉంటుందని ఆగ్నేయ రైల్వే అధికారి ఒకరు వెల్లడించారు. కాగా కోల్‌కతా ప్రధాన కేంద్రంగా పనిచేసే ఆగ్నేయ రైల్వే.. పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార?ండ్ రాష్ట్రాలలో విస్తరించి ఉంది. దానా తుపాను నేపథ్యంలో అక్టోబర్ 24 నుంచి 25 వరకు ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌ని ఏర్పాటు చేసినట్టు తూర్పు రైల్వే ప్రకటించింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారింది. అది కాస్త తీవ్రమైన 'దానా తుపాను'గా మారింది. ఈ తుపాను అక్టోబర్ 25 తెల్లవారుజామున పూరీ- సాగర్ ద్వీపం మధ్య ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాన్ని తాకనుంది. తుపాను తీరాన్ని తాకే సమయంలో గంటకు100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. గరిష్ఠంగా గంటకు 110 - 120 కిలోమీటర్ల వరకు ఈదురుగాలులు వీస్తుయని హెచ్చరించింది.

మరోవైపు దానా తుపాను తీవ్రమైనది కావడంతో కోల్‌కతా విమానాశ్రయం అధికారులు కూడా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తుపాను కారణంగా ఎలాంటి పరిస్థితి ఎదురైనా ధీటుగా ఎదుర్కొనేందుకు సన్నాహాలు ప్రారంభించినట్లు సీనియర్ అధికారి ఒకరు మంగళవారం తెలిపారు. విమానాశ్రయంలో మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రామాణికమైన నిర్వహణ విధానాలు అన్నింటినీ నిర్వహిస్తున్నట్లు కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం డైరెక్టర్ డాక్టర్ ప్రవత్ రంజన్ బ్యూరియా తెలిపారు.

# యూట్యూబర్ హర్షసాయికి ట్విస్ట్ ఇచ్చిన హైకోర్టు..!

యూట్యూబ్ వీడియోలు చూసే చాలా మంది వీక్షకులకు హర్షసాయి సుపరిచితుడే. హీరో రేంజ్‌లో ఫ్యాన్ బేస్ ఉన్న హర్షసాయి ఈ మధ్య వరుస వివాదాల్లో చిక్కుకుంటున్న విషయం తెలిసిందే. మొన్నటివరకు తన వీడియోల్లో జూదానికి సంబంధించిన ప్రమోషన్స్ మీద వివాదాస్పద వ్యాఖ్యలు చేయటం చర్చనీయాంశంగా మారితే.. ఇప్పుడు తనపై బిగ్ బాస్ కార్యక్రమంతో వెలుగులోకి వచ్చిన ఓ నటి లైంగిక ఆరోపణలు చేయటంతో పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఆ నటి ఫిర్యాదు మేరకు.. సెప్టెంబర్ 24న పోలీసులు కేసు నమోదు చేయగా.. అప్పటి నుంచి హర్ష సాయి పరారీలోనే ఉండటం గమనార్హం. దీంతో.. పోలీసులు హర్షసాయిపై లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేశారు. ఇదిలా ఉంటే.. తాజాగా హర్షసాయి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్ మీద విచారణ చేపట్టిన న్యాయస్థానం.. హర్షసాయికి ట్విస్ట్ ఇచ్చింది. ఈ కేసులో హర్షసాయి మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని.. ఆయన ఎలాంటి మోసానికి పాల్పడలేదంటూ.. తన క్లయింట్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ పిటిషనర్ తరపు లాయర్.. ధర్మాసనాన్ని కోరారు. కాగా.. హర్షసాయి పిటిషన్‌పై ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసిన బాధితురాలు.. తమవైపు వాదనలు కూడా వినాలని.. ఆ తర్వాతే బెయిల్ పిటిషన్ మీద విచారణ చేపట్టాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం.. హర్షసాయి ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను ఈ నెల 25కు వాయిదా వేసింది. అయితే.. బిగ్ బాస్ షో ద్వారా ఫేమ్‌లోకి వచ్చిన నటి, హర్షసాయి ఓ పార్టీలో కలిశారు. కాగా.. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఈ క్రమంలోనే.. పెళ్లి చేసుకుంటానని మాటలు చెప్పటంతో ఇద్దరు తమ మధ్య ఉన్న హద్దులను చెరిపేస్తూ ఏకంతంగా గడిపారు

. కాగా.. హర్షసాయి తన స్వీయ దర్శకత్వంలో ఓ సినిమా మొదలుపెట్టగా.. అందులో సదరు నటి హీరోయిన్‌గా నటిస్తుండటంతో పాటు నిర్మాతగా కూడా వ్యవహరిస్తోంది. అయితే.. సినిమా కాపీరైట్స్ విషయంలో చెడటంతో.. ఇద్దరి మధ్య నడుస్తున్న వివాదాలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి. తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి.. తనపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డట్టు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇద్దరు ఏకాంతంగా ఉన్న సమయంలో తీసుకున్న ఫొటోలు, వీడియోలతో తనను బెదిరిస్తున్నాడంటూ సంచలన ఆరోపణలు చేయటంతో.. పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రియాంక గాంధీ నామినేషన్ తేదీ ఖరారు



తిరువనంతపురం: కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలుకు సిద్ధమవుతున్నారు. ఈనెల 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ జరవుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు కల్పెట్ట న్యూ బస్టాండ్ నుంచి రాహుల్, ప్రియాంక కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం12 గంటలకు ప్రియాంక నామినేషన్ వేస్తారు.

# తెలంగాణలో కొత్త అసెంబ్లీ భవనం

తెలంగాణ అసెంబ్లీ భవనాన్ని అద్భుతంగా పునర్నిర్మించనున్నట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నిజాం నిర్మించిన భవనం తరహాలోనే.. రాజసం ఉట్టిపడేలా అద్భుతంగా తీర్చిదిద్దనున్నట్టు పేర్కొన్నారు. అసెంబ్లీ భవన పునర్నిర్మాణంపై మంగళవారం (అక్టోబర్ 22న) రోజున మీడియాతో మాట్లాడిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. కీలక ప్రకటన చేశారు. రూ.49 కోట్లతో అసెంబ్లీని అద్భుతంగా పునర్నిర్మిస్తామని తెలిపారు. కాగా.. ఈ పునర్నిర్మాణ పనులు 3 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా పార్లమెంట్ సెంట్రల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ భవనాలు ఒకే దగ్గర ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం.. అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే.. వాహనాలు ఉపయోగించక తప్పడం లేదని చెప్పుకొచ్చారు. రెండు భవనాలు ఒకే దగ్గర ఉంటే సమయం ఆదా అవుతుందని అభిప్రాయపడ్డారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద కూడా.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు అంశంపై ఈఆర్సీ వద్దకు కేటీఆర్ వెళ్లటం ఒక పెద్ద జోక్ అంటూ కోమటిరెడ్డి సెటైర్లు వేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు రాకున్నా.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించినా కేటీఆర్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. రాష్ట్రంలో నిరుపేదలకు 200 యూనిట్ల మేర ఫ్రీ కరెంటును తమ ప్రభుత్వం అందిస్తోందని కోమటిరెడ్డి గుర్తుచేశారు. మరోవైపు.. తెలంగాణ బీజేపీ నేతలపై కూడా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రవ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ తెలంగాణకు ఏమీ చేయలేదని.. విమర్శలు గుప్పించారు. కేంద్రం నుంచి తెలంగాణకు ఈ ఇద్దరు కేంద్ర మంత్రులు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు కూడా మూసీ ప్రక్షాళనపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల బాధలు కిషన్ రెడ్డికి తెలియవా అని ప్రశ్నించారు. అసలు కిషన్ రెడ్డి గురించి మాట్లాడుకోవడమే సమయం వృథా అంటూ ఎద్దేవా చేశారు. ఆయన పెద్ద రాజకీయ నాయకుడు కూడా కాదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

# 'కేటీఆర్.. మీ ఇద్దరివి ఆ వీడియోలు బయటపెట్టమంటావా?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ కూల్చివేతలకు తాను సపోర్ట్ చేస్తున్నట్టుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ.. కేటీఆర్ మీద తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటించి స్థానికుల ఇబ్బందులు అడిగి తెలుసుకుంటే.. దానికి కూడా బీజేపీపై బురదజల్లే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. హైడ్రా, మూసీ ప్రాజెక్ట్ వ్యవహారాలు రెండూ ఒకటేనా అనేది.. అమెరికాలో చదువుకుని వచ్చానని చెబుతున్న కేటీఆర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలుసుకోవాలని హితవు పలికారు. మంగళవారం (అక్టోబర్ 22న) రోజు ఉదయం.. అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గంలోని గోల్నాక, కృష్ణా నగర్ ప్రాంతాల్లోని మూసీ పరివాహక ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ మంత్రి కృష్ణాయాదవ్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు తదితరులతో కలిసి ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. ఆయా ప్రాంతాల్లోని స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు.. కేటీఆర్ మీద తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేటీఆర్ తన మాటలతో ఆందోళనలో ఉన్న ప్రజలను మరింత అయోమయంలో పడేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలు మాట్లాడుతూ ఒకరిపై మరొకరు బురద జల్లుకునేందుకు ఇది సమయం, సందర్భం కాదని... చేతనైతే పేదల ప్రజల పక్షాన నిలబడదామంటూ కేటీఆర్‌కు పిలుపునిచ్చారు రఘునందన్ రావు. అంతే తప్ప.. రఘునందన్ రావు హైడ్రాకు మద్దతుగా మాట్లాడాడంటూ లేనిపోనివి చెప్తూ.. బురద జల్లేందుకు ప్రయత్నిస్తే.. మూసీ విషయంలో నువ్వు, నీ అయ్య మాట్లాడిన వీడియోలు బయటపెడితే సిగ్గుతో తల ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కాని పరిస్థితి వస్తుందంటూ హెచ్చరించారు. మూసీపై మీరు అప్పుడు మాట్లాడిన వీడియోలు బయటపెట్టమంటావా అంటూ కేటీఆర్‌ను రఘునందన్ రావు ప్రశ్నించారు. మూసీ గురించి మొదటగా మాట్లాడింది, ఇండ్లకు మార్కింగ్ చేసింది.. కాలేరు వెంకటేశ్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతేనని రఘునందన్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ శుద్ధి పేరుతో మార్కింగులు చేసినప్పుడు కాలేరు వెంకటేశ్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ఇళ్లపైకి ఒక్క జేసీబీ వచ్చినా.. వాటికి అడ్డుగా బీజేపీ కార్యకర్తలు నిలబడతారని.. ఒక్క ఇళ్లు కూడా తొలగించకుండా చూస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇప్పటికే చాలా స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు.

# పిడుగుపాటు బాధిత కుటుంబాలకు పరిహారం

హైదరాబాద్, అక్టోబరు 22 రాష్ట్రంలో గత రెండేళ్లలో పిడుగుపాటుకు గురై దుర్మరణం చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా విడుదల చేసింది. 2022 నుంచి పిడుగుపాటుకు గురై మృతి చెందిన 16 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.6 లక్షల చొప్పున రూ.96 లక్షలను మంజూరు చేసింది. ఈ మేరకు విపత్తుల నిర్వహణ శాఖ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. పిడుగుపాటు మృతుల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి ఐదుగురు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందినవారు ముగ్గురు, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి ఇద్దరు చొప్పున, భద్రాది కొత్తగూడెం, కామారెడ్డి, మెదక్, నల్లగొండ జిల్లాలకు చెందినవారు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. వీరి కుటుంబాలకు రెండేళ్లుగా ప్రభుత్వం నుంచి పరిహారం అందడం లేదు. వీరి వివరాలు విపత్తుల నిర్వహణ శాఖకు అందినా సకాలంలో పరిహారం ఇవ్వలేదు. ఈ పరిస్థితిని గుర్తించిన విపత్తుల నిర్వహణ శాఖ సంయుక్త కార్యదర్శి ఎస్.హరీశ్.. జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలను విడుదల చేశారు. వాస్తవానికి పిడుగుపాటు మృతులకు చెలిస్తున్న రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియాలో కేంద్ర ప్రభుత్వమే జాతీయ విపత్తు కింద రూ.4 లక్షలు చెల్లిస్తోంది. 2018 వరకు మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలు మాత్రమే చెల్లించేవారు. అయితే.. కేంద్రం ఇస్తున్న ఈ మొత్తం సరిపోవడం లేదంటూ రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అదనంగా మరో రూ.2 లక్షలు కలిపి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం రూ.6 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు పేర్కొంటూ జీవో నంబర్ 1ని తీసుకొచ్చింది.

# సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఏబీవీపీ ధర్నా.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కార్యదర్శి ఆకాశ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఎదుట ఏబీవీపీ ధర్నా నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడిన 9 నెలలు కావస్తున్నా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి విద్యార్థులకు ఫీజులు రెంబర్సిమెంటు తరతరగా ఇస్తామని చెప్పి ఒకసారి కాకుంటే రెండు సార్లు ఇస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని ఆకాశ తెలిపారు. ఏది ఏమైనా విద్యార్థులతో రైతులతో కానీ పెట్టుకున్న ప్రభుత్వాలు ఓడిపోతాయి కానీ పైకి లేవని ఆయన విమర్శించారు. ప్రతి విద్యార్థి యొక్క ఉసురు తగిలి పార్టీలు పడిపోవడం ఖాయమని తెలిపారు. ఎలాగైనా విద్యార్థుల యొక్క ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఫీజులు ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# బిజేపీ సభ్యత్వానికి స్వతహాగా ముందుకొస్తున్న ప్రజానీకం.. అధిక సంఖ్యలో సభ్యత్వాలు

**– బీజేపీ నాయకులు జూపల్లి నరేష్..**



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో 10 వార్డులో జూపల్లి నరేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసినా సంక్షేమ పథకాలు వివరించి బిజెపి సభ్యత్వం చేయించడం జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మన నాగారం మున్సిపాలిటీ బిజేపీ సభ్యులు మొదటి స్థానంలో ఉండాలని కోరారు. మునుపు ఎన్నడూ లేని విధంగా ఈ సారి బిజేపీ సభ్యత్వానికి అపూర్వ ఆదరణ లభించింది అని, మోడీ నాయకత్వ సంక్షేమలా ద్వారా అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు అయ్యాయని నాగారం మున్సిపాలిటీ బిజేపీ సినియార్ నాయకులు జూపల్లి నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తడిసిన సూర్య శేఖర్ రెడ్డి సురేందర్ రెడ్డి నాగేందర్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# 68వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన శంకర్పల్లి ఎంపీడీవో





శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ శంకర్పల్లి మండలంలోని మోకిలా గ్రామ రైతు వేదిక వద్ద మంగళవారం 68వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ను శంకర్పల్లి ఎంపీడీవో వెంకయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు గెలుపోటలను సమానంగా స్వీకరించాలని ఓటమి నుంచి పాఠం నేర్చుకుని మరింత పట్టుదలతో విజయం కోసం ప్రయత్నించాలని సూచించారు

ఈ కార్యక్రమంలో ఎంఈఓ అక్బర్, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# భూములను కబ్జా చేసి అక్రమ లేవటను చేసి ప్లాట్లు అమ్ముతున్నారు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట గుమ్మడిదల గ్రామం లో సర్వే నంబర్ 4503 455 గ్రామ కంఠంలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా లేఅవుట్ చేసి ప్లాట్లను అమ్ముతూ వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ స్టేట్ కౌన్సిల్ సభ్యులు వి .ప్రకాష్ రావు కోరారు. మంగళవారం సంగారెడ్డి లోని కలెక్టరేట్ కలెక్టర్ వల్లూరు క్రాంతి ని కలిసి గుమ్మడిదల లోని సర్వే నంబర్ 453, 455లో గ్రామ కంఠం ప్రభుత్వ భూమిని కబ్జా చేసి వారిపై చర్యలు తీసుకోండి ప్రభుత్వం కాపాడాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మడిదలలోని 453, 455 ,454, 456, 489 490, 491 ,492 లో ఉన్న భూమిని కలిపి గ్రామపంచాయతీ పాలకవర్గం హెచ్ ఎం డి ఎ అనుమతి లేకుండా అక్రమ లేఅవుట్ చేసి ప్లాట్లుగా మార్చి కొంతమంది దీపక్ పటేల్ సురేందర్ రెడ్డిలో విక్రయిస్తున్నారని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. గత నెలలో గుమ్మడిదల తహసీల్దార్ కు సర్వేనెంబర్ 453,455 లో ఉన్న ప్రభుత్వ భూమి గ్రామ కంఠం భూమిని కాపాడాలని కోరిను వినతి పత్రం అందజేసిన ఎలాంటి ఫలితం దక్కలేదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యా వర్గ సభ్యుడు ఎం. బాల్ రెడ్డి, మహబూబ్ ఖాన్ గుమ్మడిదల మండల నాయకుడు ఎస్.కరుణాకర్ రెడ్డి లున్నారు.

# తారా కళాశాలలో కనీస వసతుల ఏర్పాటుకు కృషి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల శాసనసభ్యులు చింతా ప్రభాకర్ సందర్శించడము జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. నేడు తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిని సందర్శించిన శాసనసభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ కళాశాలలో బాలికలకు ప్రత్యేకంగా యూరినల్స్ ఏర్పాట్లు మరియు కళాశాల కాంపౌండ్ వాల్ కు సంబంధించి సమస్యను త్వరితంగా పరిష్కరిస్తామని తెలిపినారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాటు అయిన కామర్స్ బ్లాక్లో విద్యార్థులు నీటి కొరతను ఎదుర్కొనడాన్ని గమనించి అక్కడ విద్యార్థుల సౌకర్యానికి వాటర్ సదుపాయాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపినారు. అదేవిధంగా కళాశాలలో ఈ సంవత్సరం అడ్మిషన్లు ఎక్కువ కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడమే కాక కళాశాలలో విద్యాబోధనకు సంబంధించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని త్రాగునీటి వసతి కల్పనకు సంబంధించి, అక్కడ ప్రత్యేకంగా బాలికలకు హాస్టల్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి సంబంధించి శాసనసభ్యుల దృష్టికి తీసుకుని రాగా ఆ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ విజయేందర్ రెడ్డి , వెంకటేశం , కళాశాల అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీయూడబ్ల్యూజే..

**– శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టు నాయకులు**






శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ టీ ఎస్ యూడబ్లూజేయు నుండి టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు శేరిలింగంపల్లి జర్నలిస్టులు తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే అని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లో నిర్వహించారు. చందానగర్ లోని పీజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120 మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టియుడబ్ల్యుజేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యుజెదని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిధులను రాబట్టాలని సవాలు విసిరారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టియుడబ్ల్యూజే, అందుకు అనుగుణంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్ లోని సర్వేనెంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లోని మరో 1 ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని టియుడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి గత ఫిబ్రవరిలో వినతి పత్రం సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళుతున్నామని అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సహకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు సీనియర్ జర్నలిస్టులు..**

ఈ సందర్భంగా పలువురు శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు టిఎస్ యుడబ్ల్యూజే నుండి టియుడబ్ల్యూజేలో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీఎస్ యు డబ్ల్యూజే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్ తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గౌడుగు శ్రీనివాస్, సురేష్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, రాజేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ కుమార్, రాజేష్ లతో పాటు జర్నలిస్టులు సుధాకర్, సతీష్ కుమార్, కృష్ణ సాగర్,రాజు సాగర్, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రామస్వామి, సత్యం, ఆనంద్ గౌడ్, శర్ఫుద్దీన్,శశిధర్ శాస్త్రి, సురేష్, మహేష్, శివ కుమార్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్, కృష్ణ, శైలజ, మల్లేష్ ,మూర్తి, దేవేందర్, కృష్ణమా చారి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బైక్ ర్యాలీలో.డిఎస్పి వెంకటరెడ్డి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ%శీ%లో మంగళవారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా అమరులైన పోలీస్లు వారి త్యాగాలను గుర్తు చేస్తూ వారి త్యాగాలు మరువలేనివాని తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి అన్నారు వారి త్యాగాలు గుర్తు చేసుకుంటూ పోలీస్ అమరవీరుల వారోత్సవాల ఉత్సవాల లో భాగంగా తూప్రాన్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ మున్సిపాలిటీ పరిధిలోని రహదారుల గుండా కొనసాగింది ఈ ర్యాలీలో తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, డివిజన్ పోలీస్ ఎస్సై లు, పోలీస్ సిబ్బంది యువజన సంఘాలు పాల్గొని పోలీస్ అమర వీరులకు జోహార్ జోహార్ అంటూ నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివానందం, సుభాష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, రాజు, పోలీస్ సిబ్బంది, యువజన సంఘాలు పాల్గొన్నాయి

# సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని తారా ప్రభుత్వా డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సంగారెడ్డి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనిఖీ చేశారు. చింతా ప్రభాకర్ ఎమ్మెల్యే గారికి కాలేజీ సిబ్బంది ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలతో సన్మానించారు. కాలేజీలోని వసతులపై అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చర్చించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో నీటి కొరతను అలాగే గ్రౌండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని రత్న ప్రసాద్ ఎమ్మెల్యే గారికి తెలిపారు. చింత ప్రభాకర్ మాట్లాడుతూ పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యంగా. సానుకూలుగా స్పందించిన ఎమ్మెల్యే గారు అత్యవసరంగా ఓఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గతంలో మంజూరైన పెండింగ్ పనులను వాటి పురోగతిపై చర్చించి పెండింగ్ పనులు పూర్తి చేస్తామని అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. డిగ్రీ కళాశాల అంటే పెద్ద పిల్లలు ఉంటారు కాబట్టి మంచి బోధన మంచి విద్య మంచి కార్యక్రమాలు నేర్పించాలని ఎమ్మెల్యే రత్న ప్రసాద్ తెలిపారు. సంగారెడ్డి తార కాలేజీలో మంచి ప్రిన్సిపల్ రావడం అభినందనీయమని ఎమ్మెల్యే గారు తెలిపారు. అలాగే విద్యా బోధన చేసే వారు కూడా లెక్చరర్స్ మంచి బోధన సిబ్బంది ఉన్నారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే గారి కృషి ఉంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రైవేటు సంస్థలకు దీటుగా పనిచేస్తామని కాలేజ్ ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్ తెలిపారు.



# గోమాతను గోశాలలను ఎవరు కూడా మర్చిపోరాదు.



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం.** నేటి టెక్నాలజీ యుగంలో గోవులను ఎద్దులను బర్రెలను రైతులు గాని గోశాలలు గాని ఉండేటటువంటి పశువులను టెక్నాలజీ పెరిగిన కొద్దీ పశువులను మర్చిపోవడం జరుగుతుంది. ఎందుకనగా వినాశనానికి విపరీత బుద్దులని పూర్వీకులు ఒక సామెత చెప్పేది ఆ సామెత ఇప్పుడు నిజం అవుతున్నది. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి ఇంట్లో ఒక ఆవు రెండు ఎద్దులు ఉండవలసిన పరిస్థితి ఉందని పల్లె ప్రజల యొక్క మాట తీరు ఈ విధంగా ఉంటే. పట్టణ ప్రజలు గోవులను ఎక్కడ పెట్టాలి అనే ఆలోచనతో బిల్డింగులు కడుతున్నారు. బిడ్డిగులు కట్టిన గోమాతను బిల్డింగ్ ఇంటి లోకి వెళ్లే ముందు గోమాతను ఇంట్లోకి తీసుకెళ్లాలి కంపల్సరీ అలాంటి అప్పుడు వీళ్ళు నరకయాతన పడుతున్నారు అందుకే గోమాతను గోశాలలను కాపాడవలసిన బాధ్యత ప్రజల ముందు ఉందని ప్రజలు తెలిపారు. రైతులు రెడ్లను గోవులను అమ్మి ట్రాక్టర్లతో దున్నుతూ వ్యవసాయం చేస్తున్నారు పంటలు పండే పరిస్థితి లేకుండా అయిపోయింది కాబట్టి రైతుల కూడా ఎడ్లను తెచ్చుకొని ఎడ్లతో వ్యవసాయం చేస్తేనే పంటలు పండి మార్గాలు కనిపిస్తున్నాయని మేధావులు చెప్తున్నారు. ఇలాంటి అప్పుడు మేధావులు కొన్ని సూచనలు ఇచ్చారు అవి కూడా మీరు నేర్చుకోవాలని తప్పకుండా ఆచరణలో పెట్టాలని కోరడం జరుగుతున్నది. ధనవంతులైతే ఆవుకు మేత ఇవ్వండి, గోశాల తెరవండి. మీరు పోలీసు అధికారి అయితే కబేలాలకు వెళ్లే గోవులను రక్షించండి. మీరు న్యాయవాది అయితే గో సంరక్షణ కోసం పోరాటం చేయండి. మీరు వైద్యుల అయితే పాలు పెరుగు నెయ్యి పేడ గోమూత్రం వాడేలా ప్రజలను ప్రేరేపించండి. మీరు పశు వైద్యులు అయితే అనారోగ్యంతో ఉన్న ఆవులకు చికిత్స చేయించండి. మీరు ఉపాధ్యాయులు అయితే విద్యార్థిని విద్యార్థులకు ఆవుల యొక్క ప్రాముఖ్యత గురించి ఎడ్ల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించండి. మీరు రైతులు అయితే సేంద్రియ వ్యవసాయం చేయండి ఆవులు ఉంచుకొని ఎడ్లను తెచ్చుకుని సేంద్రీయ వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు రాబట్టి ధనవంతులుగా మారి అవకాశం ఉంది.మీరు రాజకీయ నాయకులు అయితే గోవధను నిషేధించే చట్టం తయారు చేయండి. మీరు పాత్రికేయులు అయితే ఆవు వల్ల కలిగే ప్రయోజనాలను సమాజానికి వివరించండి. ఈ యొక్క పరిధిలో మీరు ఏ ఒక్కరికైనా చెప్పి వారికి గోశాలలు గాని వాటి యొక్క ప్రాముఖ్యత గానీ వ్యవసాయం గానీ వారి యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పి ఆచరణలో పెట్టాలి అని చెప్పండి.

# ప్రశ్నించడమే ప్రగతికి సోపానం

**– గీతం చర్చాగోష్ఠిలో వక్తలు**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ఏదైనా తెలియని అంశం గురించి అడిగి తెలుసుకోవాలని, ప్రశ్నించే తత్త్వం ఆలోచనను పెంపొందించి, పురోగతికి తోడ్పడుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ లోని ట్రైనింగ్ అండ్ కాంపిటెన్ క్రాఫ్టర్స్ (టీసీడీ) ఆధ్వర్యంలో 'పని యొక్క భవిష్యత్తును రూపొందించడం: బహుళ విభాగ నైపుణ్యాలు, జీవితకాల అభ్యాసం, వ్యక్తిగత గుర్తింపు అనే అంశంపై మంగళవారం చర్చాగోష్టిని నిర్వహించారు. ఇందులో గీతం పూర్వ విద్యార్థులతో సహా విభిన్న పరిశ్రమ అనుభవం ఉన్న వ్యక్తులు పాల్గొన్నారు. బహుళ విభాగ నైపుణ్యాల ప్రాముఖ్యతను గురించి ప్రస్తావిస్తూ, సాంకేతిక పురోగతులు అన్ని పరిశ్రమలను పునర్నిర్మిస్తున్నాయని, రంగంతో సంబంధం లేకుండా విభిన్న సామర్థ్యాలను అవలంబించడం చాలా అవసరమని హెచ్ఆర్ కన్సల్టెంట్ నేహా గుప్తా అన్నారు. విద్యార్థులు ధోరణులను గుడ్డిగా అనుసరించవద్దని, ఉపాధిని పెంపొందించే నైపుణ్యాలను పొందడంపై దృష్టి పెట్టాలని ఎర్నెస్ట్ అండ్ యంగ్ (ఈవై) ఇండియా కన్సల్టెంట్, గీతం పూర్వ విద్యార్థి శ్రీహర్ష సూచించారు. బీటెక్ (ఈసీఈ) చదివిన తాను క్లౌడ్ కంప్యూటింగ్-కి మారిన తన అనుభవాన్ని హిటాచీ వంటారాలో అడ్వాన్స్డ్ క్లౌడ్ కన్సల్టెంట్, గీతం పూర్వ విద్యార్థిని ఐశ్వర్య భాస్కరభట్ట వివరించారు. కొత్త వాటిని నేర్చుకోవాలనే తపన, ప్రశ్నించే తత్త్వం, జీవితకాల అభ్యాసాలు వ్యక్తి ఎదుగుదలకు తోడ్పడతాయన్నారు. కార్పొరేట్ ఉద్యోగాన్ని వదిలి సొంత కన్సల్టింగ్ సంస్థను స్థాపించడానికి జరిగిన పరివర్తనపై మూవ్-మెంట్స్ కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు, డెలాయిట్ పూర్వ ఉపాధ్యక్షుడు దీపక్ లాల్ మాట్లాడుతూ, నైపుణ్యాలను నేర్చుకోవడం, వాటిని వ్యక్తిగత బ్రాండింగ్ లోకి అనువదించడం, అవకాశాలు వచ్చినప్పుడు వాటిని గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పరివర్తన ఒక్క రోజులో జరగదని, విద్యార్థులు సరైన దిశలో అవకాశాల కోసం అప్రమత్తంగా ఉండాలని శ్రీహర్ష సూచించారు. వ్యక్తిగత బ్రాండ్-ను పెంచుకోవడానికి లింక్డ్ఇన్ మంచి వేదికని నేహా అభిప్రాయపడ్డారు. సాఫ్ట్ స్కిల్స్, నెట్ వర్కింగ్-లకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇది వారి కెరీర్-పై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని ఐశ్వర్య అన్నారు. విద్యార్థులు తమ సొంత వెంచర్లు ప్రారంభించడానికి వెనుకాడవద్దని, ప్రాథమిక అంశాలపై మంచి అవగాహనను ఏర్పరచుకోవాలని విద్యార్థులను ఆమె ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వారు సంధించిన పలు ప్రశ్నలకు ప్యానలిస్టులు సందర్భోచిత జవాబులిచ్చి ఆకట్టుకున్నారు.. బీటెక్ విద్యార్థులు ఓ.వంశిక సాయి, ఎం.అక్షిత ఈ చర్చాగోష్ఠిని సమన్వయం చేయగా, డాక్టర్ రూత్ జరోమాని హెజెల్ వందన సమర్పణ చేశారు. టీసీడీ డైరెక్టర్ డాక్టర్ రాజీనా మాథ్యూ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జీసీజీసీ డైరెక్టర్ డాక్టర్ మమతారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమాకాంత్ బాల్, టీసీడీ ఇంటర్న్లు వై. వైష్ణవ్ కీర్తి, సంప్రీత్ పార్శి, వి. వైష్ణవి, పలు విభాగాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఆదివాసీల వేగు చుక్క కొమురం భీమ్ : నీలం మధు ముదిరాజ్..

- ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ,దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వారితో వీరోచితంగా పోరాడినటువంటి పోరాట యోధుడు కొమరం భీమ్






పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: తెలంగాణ విముక్తి కోసం, నిజాం కార్యకలాపాలకు వ్యతిరేకంగా తనదైన శైలిలో పోరాడిన పోరాట యోధుడు కొమురం భీమ్ అని మెదక్ పార్లమెంటు కంటెస్టెడ్ కాంగ్రెస్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. కొమురం భీం జయంతి సందర్భంగా చిట్కుల్ లోని క్యాంపు కార్యాలయంలో కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ,దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వారితో వీరోచితంగా పోరాడినటువంటి పోరాట యోధుడు కొమరం భీమ్ అన్నారు.ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి అణగారిన వర్గాలకు ఆత్మబంధువుగా మారాడని తెలిపారు. అడవులను నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీలపై నిజాం సర్కార్ పాశవిక చర్యలకు పాల్పడిన సందర్భంలో 'జల్, జంగల్, జమీన్' నినాదంతో నిజాం సర్కారుపై భీకరంగా పోరాడి వీర మరణం పొంది ఆదివాసుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని కొనియాడారు. ఆ మహావీరుడు పోరాట స్ఫూర్తిని నేటి తరం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వి నారాయణరెడ్డి,మురళీ, గోపాల్,ఉళ్ళ శంకర్,మన్నే రాఘవేంద్ర, కంజార్ల రవి,విష్ణువర్ధన్, వ్యట గోపాల్, సోములు,మల్లేశం, మనోహర్,మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ





జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలంలోని పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మంగళవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలు, స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల కనీస వసతులు, సిబ్బంది బ్యారెక్స్ తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. రోజువారి పిటిషన్లను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సీఐ సుధీర్ కుమార్ ఎస్సై నాగలక్ష్మి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. గుమ్మడిదలలో నిర్మిస్తున్న నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు పరిశీలన గుమ్మడిదలలో నిర్మిస్తున్న నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవరావు, జిన్నారం సీఐ సుధీర్ కుమార్, ఎస్సై మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# నాగారం భూములపై ఈడీ నజర్!




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలోని వివాదాస్పద భూముల వ్యవహారంపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దృష్టి సారించింది. ఈ భూములపై నడుస్తున్న రెండు కేసుల్లో ఆర్థిక వ్యవహారాలు ఉండడంతో ఈడీ విచారణకు దిగినట్లు తెలిసింది. నాటి కలెక్టర్ను కూడా విచారణకు పిలవడంతో చర్చనీయాంశంగా మారింది. నాగారంలో సర్వే నంబరు 181లోని 92 ఎకరాలు, 182లోని 10.2 ఎకరాలు కలిపి మొత్తం 102.2 ఎకరాలపై కొంత కాలంగా వివాదాలు నడుస్తున్నాయి. ఇందులో 50 ఎకరాల భూమి తమదేనంటూ భూదాన్ బోర్డు వాదిస్తోంది. వాస్తవానికి ఈ భూమి మొత్తం గతంలో జబర్దస్తఖాన్ పేరుపై ఉంది. అనంతర కాలంలో ఆయన కుమారుడు నవాబ్ హాజీఖాన్ సర్వే నంబరు 181లోని 50 ఎకరాలను భూదాన్ బోర్డుకు దానం చేశారని బోర్డు వాదిస్తోంది. ఇదిలా ఉండగా 2021లో హాజీఖాన్కు తాను వారసురాలినని, 42 ఎకరాలు తనవేనంటూ ఖాదరున్నీసా సక్సేషన్కు దరఖాస్తు చేసుకోగా.. ఆగమేఘాలపై ఆమె పేరు మీద రికార్డులు మారిపోయాయి. క్షేత్రస్థాయిలో ఆర్డీవో, తహసీల్దారు, స్థానిక ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్ అందరూ ఈమెకు అనుకూలంగా పనిచేశారు. తర్వాత భూమిని ఆమె నుంచి ఇద్దరు వ్యక్తులు కొనుగోలు చేసిన తర్వాత.. రియల్ ఎస్టేట్ సంస్థకు విక్రయించారు. దీనిపై ఎన్నికల సమయంలో ఫిర్యాదు రావడంతో అధికారులు విచారణ జరిపి తదుపరి క్రయవిక్రయాలు జరగకుండా ధరణిలో నిషేధిత జాబితాలో చేర్చారు. ఇదిలా ఉంటే ఈ వ్యవహారంపై దస్తగిరి షరీఫ్ కోర్టును ఆశ్రయించగా.. 17వ అదనపు మెట్రోపాలిటన్ కోర్టు ఆదేశాల మేరకు మహేశ్వరం పోలీసులు అప్పటి తహసీల్దారు జ్యోతి, జాయింట్ సబ్ రిజిస్ట్రార్, ఈఐపీఎల్ కన్స్ట్రక్షన్ యజమాని కొండపల్లి శ్రీధర్రెడ్డిపై కేసు నమోదు చేశారు. నాగారంలోని సర్వే నంబర్లు 181, 182లో మిగిలిన 51.22 ఎకరాల భూమి మహ్మద్ అజీజ్ఖాన్, ఉన్నీసాబేగం, మున్వార్ఖాన్ పేర్లపై కొన్నాళ్లుగా రికార్డుల్లో ఉంది. ఇటీవల ఈ భూమిని మాణిక్యమ్మనగర్కు చెందిన చంద్రయ్యగౌడ్ మరికొందరు కలిసి కొనుగోలు చేశారు. విలువైన ఈ భూములపై కన్నేసిన చాంద్రాయణగుట్టకు చెందిన సాహెబ్ జాహేద్ ఖుర్షీఖాన్ కందుకూరు మండలం మహ్మద్గూడకు చెందిన మహ్మద్ ఆసిఫ్ జానీ, చార్మినార్కు చెందిన మహ్మద్ హసన్, మహ్మద్ అబ్బాస్, అలీమ్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. హైదరాబాద్లోని శాస్త్రిపురంలో 1976లో చేసుకున్న 63 గజాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ను అడ్డుపెట్టుకుని 51.22 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ భూమికి సంబంధించి చంద్రయ్యగౌడ్, ఇతరులపై కోర్టులో కేసు వేశారు. భూమికి సంబంధించిన డాక్యుమెంట్లను నిర్ధారించాలని కోర్టు అప్పట్లో కలెక్టర్ను ఆదేశించింది. రెవెన్యూ అధికారులు విచారణ జరిపి, అసలు పట్టాదారు చంద్రయ్యగౌడ్ అని నిర్ధారించారు. ఆయన ఫిర్యాదుతో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన నిందితులను అరెస్ట్ చేశారు. కోర్టు ఆదేశాలతో అప్పటి తహసీల్దారు జ్యోతిపై కేసు పెట్టిన తర్వాత ఆమెను విజిలెన్స్ అధికారులు విచారించినట్లు తెలిసింది. ఈ కేసులో ఫిర్యాదులు అందడంతో ఈడీ విచారణ చేపట్టినట్లు సమాచారం. గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్గా పనిచేసిన అమోయ్కుమార్ను విచారణకు పిలిచినట్లు తెలిసింది. ఆయన బుధవారం విచారణకు హాజరు కానున్నారు.


# నక్షబాట అక్రమ నిర్మాణాల కూల్చివేత

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం ఊట్ల గ్రామ శివారులోని నక్ష బాట కబ్జాకు గురవుతుందని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో మంగళవారం రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అధికారులకు కూల్చివేతలపై మిశ్రమ స్పందన వినిపిస్తోంది. కూల్చివేతలను చేపడుతున్నారని స్థానికుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండు గ్రామాల మధ్య ప్రయాణించే నక్షబాట పూర్తిస్థాయిను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# పిడుగుపాటుకు ముగ్గురు బలి

పిడుగుపాటు మంగళవారం రాష్ట్రంలో ముగ్గురిని బలి తీసుకుంది. మృతుల్లో ఇద్దరు తండ్రీకూతుళ్లు కాగా మరో యువకుడు ఉన్నారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం మద్దులపల్లిలో చింతల లింగస్వామి (38), తన భార్య శైలజ, పెద్ద కుమార్తె కావేరి(17)తో కలిసి మంగళవారం పొలం పనికి వెళ్లారు. వర్షం కురవడంతో సమీపంలోని వేప చెట్టు కిందకు చేరారు. ఆ సమయంలో పిడుగుపడగా చెట్టు కింద ఉన్న లింగస్వామి, కావేరి ప్రాణాలు కోల్పోయారు. శైలజ అస్వస్థతకు గురైంది. ఇక, కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం బొల్లారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మంగళవారం మధ్యాహ్నం పిడుగుపాటుకు గురై మంద వెంకటేశ్(25) మరణించగా అతని తండ్రి నాగభూషణం, కాశవ్వ అనే మహిళా రైతు గాయపడ్డారు. తాము పండించిన ధాన్యాన్ని కొడుకుతో కలిసి కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన నాగభూషణం పిడుగుపాటు వల్ల కొడుకును కోల్పోయాడు. వెంకటేశ్ భార్య ప్రస్తుతం ఆరు నెలల గర్భిణి. మరోపక్క, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్లో మంగళవారం రాత్రి గంట సేపు కురిసిన వర్షానికి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం రాశులు తడిసిపోయాయి. 20నుంచి 30 రాశులకు చెందిన ధాన్యం వర్షం నీటిలో కొట్టుకుపోయింది. 99మంది రైతులకు చెందిన సుమారు 30వేల బస్తాల ధాన్యం మార్కెట్కు చేరుకోగా, అందులో 60 నుంచి 70 శాతం రాశుల కిందకు వర్షపు నీరు చేరింది. ఇక, రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో మంగళవారం కురిసిన మోస్తారు వర్షానికి పలు ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి.



# 2026-27లో 1.02 లక్షల మిలియన్ యూనిట్లు!

హైదరాబాద్, అక్టోబరు 22 : తెలంగాణ విద్యుత్తు వినియోగం 2026-27లో 1,02,835 మిలియన్ యూనిట్లుగా ఉంటుందని కేంద్ర విద్యుత్తు సంస్థ (సీఈఏ) అంచనా వేసింది. మంగళవారం సీఈఏ విద్యుత్తు ప్రణాళికను విడుదల చేసింది. ఇక ఆ సంవత్సరంలో గరిష్ఠ విద్యుత్తు డిమాండ్ 19529 మెగావాట్లుగా ఉంటుందని పేర్కొంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో విద్యుత్తు వినియోగం, డిమాండ్, సరఫరా వ్యవస్థలపై సీఈఏ ప్రణాళికను విడుదల చేసింది. తెలంగాణలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ విద్యుత్తు వినియోగం 57,984 మిలియన్యూనిట్లుగా ఉంది. 2026-27లో ఇది 1,02,835 మిలియన్ యూనిట్లుగా ఉంటుందని సీఈఏ లెక్కకట్టింది. ఏపీ వినియోగం 1,01,444 మిలియన్ యూనిట్లు ఉండనుండగా.. ఏపీ గరిష్ఠ డిమాండ్ 16262 మెగావాట్లుగా ఉంటుందని లెక్క కట్టింది. ఇక దక్షిణాది రాష్ట్రాల్లో 1,49,323 మిలియన్ యూనిట్లతో తమిళనాడు అగ్రస్థానంలో ఉంది. దక్షిణాదిలో విద్యుత్తు వినియోగం, డిమాండ్ పరంగా తెలంగాణ మూడో స్థానంలో ఉంది.



# రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారు

మహబూబాబాద్: వరంగల్ డిక్లరేషన్ అమలు కోసం ఢిల్లీలోని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇంటిముందు ధర్నా చేస్తామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్రావు అన్నారు. దసరా తర్వాత ఢిల్లీకి వెళ్తామని చెప్పారు. తొర్రూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. ఈ ధర్నాలో హరీష్రావు పాల్గొని మాట్లాడారు. రైతుల రుణమాఫీ చేసేవరకూ వదిలిపెట్టమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై రాహుల్ గాంధీ స్పందించాలని అన్నారు. సీఎం రేవంత్రెడ్డి ఒకచేతిలో రాజ్యాంగం మరో చేతితో రౌడీయిజం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ది రైతు గుండె రేవంత్ది రాతిగుండె అని హరీష్రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాల పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ఆగష్టు 15వ తేదీలోగా రుణమాఫీ చేస్తామని అన్ని దేవుళ్లపై ఒట్టుపెట్టి మోసగాడిగా మారారని హరీష్రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి మొనగాడు కాదు మోసగాడు అని విమర్శించారు. 31 కుంటి సాకులు చెప్పి రేవంత్ రుణమాఫీ ఎగ్గొడుతున్నారని అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూలిస్తే ఊరుకోమని హరీష్రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దసరాలోపు రైతుబంధు డబ్బులు ఇవ్వాలని హరీష్రావు కోరారు. హామీలు అమలు చేసే వరకూ రేవంత్ను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఒక్క బస్సు తప్ప రేవంత్ పాలన అంతా తుస్సేనని హరీష్రావు విమర్శించారు. రైతులు చనిపోయినా రేవంత్కు కనికరం లేదా అని ప్రశ్నించారు. ప్రజల నుంచి నిరసన వచ్చినప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులను రైతులు నిలదీయాలని అన్నారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.రేవంత్ రెడ్డి గుండాగిరిచేస్తే బీఆర్ఎస్ నేతలు చూస్తూ ఊరుకోరని హరీష్రావు వార్నింగ్ ఇచ్చారు. పాలకుర్తికి ఇద్దరు ఎమ్మెల్యేలట... అయినా అభివృద్ధి జరగడం లేదని హరీష్రావు విమర్శించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# వైభవంగా ప్రారంభమైన ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలు:

### –హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ

అందోలు ప్రతినిధి, అక్టోబర్ 22 : మానవాళికి ఇంత బోధనలు చేసి సన్మార్గంలో నడిపిన హజ్రత్ మౌలానా అల్ హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బందనవాజి ఎంతోమందికి గురువయ్యారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పట్టణ శివారులో గల శిశుమందిర్ ఎదుట ఉన్న ఇర్ఫాని దర్గా 22వ ఉర్సు ఉత్సవాలు మంగళవారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు రెండు రోజుల పాటు జరుగనున్నాయని పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ తెలిపారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారన్నారు. మొదటి రోజైన 22వ తేదీ మంగళవారం సంగారెడ్డిలోని జామియా మస్జిద్ నుండి సాయంత్రం 5 గంటలకు గంధం ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాత్రి 8గంటలకు ఇర్ఫాని దర్గాలో గంధారాధన, 9 గంటలకు ఆల్ ఇండియా ముషాయిరా ఉంటుందని తెలిపారు. రెండవ రోజు 23వ తేదీ బుధవారం సాయంత్రం దీపారాధన, ఖవ్వాలి, అన్నదాన కార్యక్రమం ఉంటుందని, ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులు హాజరు కాను ఉన్నారని ఉత్సవాల కోసం ఇర్ఫాని దర్గాను విద్యుత్ దీపాలతో పాటు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన వివరించారు. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఇర్ఫానీ దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టర్ ఆవిష్కరణ

, అక్టోబర్ , గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి : గజ్వేల్ ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో ఈరోజు విద్యార్థులు చేత పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో విద్యార్థులు ఆంగ్ల కవులను గూర్చి పోస్టర్ తయారుచేసి వారి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్ గణపతి రావు మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని కనుగుణంగా విద్యార్థులు ఆంగ్ల భాషా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. అలాగే కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ డి వెంకటేష్ మాట్లాడుతూ నేటి యుగంలో కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో అవసరమని కొనియాడినారు కళాశాల అకాడమీకి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం భవాని మాట్లాడుతూ వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఎస్ మహేందర్ ఆంగ్ల అధ్యాపకులు పద్మ ,భావన ఇతర విభాగ అధ్యాపకులు విద్యార్థులు ఎక్కువ మొత్తంలో పాల్గొనడంతో కార్యక్రమము విజయవంతం చేశారు.

# కరెంటు స్తంభానికి ఢీ కొట్టి వ్యక్తి మృతి



అక్టోబర్ , గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలానికి చెందిన అచ్చంగారి అశోక్ వయసు 38 సంవత్సరాలు ఎస్సీ మాల సోమవారం ఉదయం తన సొంత గ్రామమైన మార్కుక్ నుండి తన అమ్మగారింటికైనా రాయవరం గ్రామానికి వెళ్లడం జరిగింది. అక్కడ పని ముగించుకొనిరాత్రి సమయంలో 8:00 గంటలకు సుమారు తిరిగి వస్తుండగా బైకు అతి వేగంగా రావడంతో అదుపుతప్పి అంగడికిష్టాపూర్ గ్రామంలో కరెంట్ స్తంభానికి గుద్దుకొని అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న అన్న కొడుకు అయిన అచ్చంగారి భాస్కర్, అతని భార్య సునీత ఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. చికిత్స కొరకు హైదరాబాదుకు వెళ్ళమని డ్యూటీ డాక్టర్ సలహా మేరకు నా భర్తను చికిత్స గురించి అంబులెన్స్ లో కొంపల్లి గౌతమ్ సూర్యా ఆసుపత్రికి తరలించడం జరిగింది. అక్కడ చికిత్స పొందుతూ సుమారు 11:50 నిమిషాలకు అచ్చంగారి అశోక్ మరణించడం జరిగింది. మార్కుక్ ఎస్ఐ దామోదర్ వారిని విచారించగా ఎవరి మీద అనుమానం లేదని చెప్పడం జరిగింది.

# చిట్కూల్ గ్రామంలో ఆదివాసీల వేగు చుక్క కొమురం భీమ్ జయంతి వేడుకలు:



సంగారెడ్డి జిల్లా అక్టోబర్. 22. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం తెలంగాణ విముక్తి కోసం, నిజాం కార్యకలాపాలకు వ్యతిరేకంగా తనదైన శైలిలో పోరాడిన పోరాట యోధుడు కొమురం భీమ్ అని మెదక్ పార్లమెంటు కంటెస్టేడ్ కాంగ్రెస్ పార్టి క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. కొమురం భీం జయంతి సందర్భంగా చిట్కూల్ లోని క్యాంపు కార్యాలయంలో కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ,దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వారితో వీరోచితంగా పోరాడినటువంటి పోరాట యోధుడు కొమరం భీమ్ అన్నారు. ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి అణగారిన వర్గాలకు ఆత్మబంధువుగా మారాడని తెలిపారు. అడవులను నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీలపై నిజాం సర్కార్ పాశవిక చర్యలకు పాల్పడిన సందర్భంలో 'జల్, జంగల్, జమీన్' నినాదంతో నిజాం సర్కారుపై భీకరంగా పోరాడి వీర మరణం పొంది ఆదివాసుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని కొనియాడారు. ఆ మహావీరుడు పోరాట స్ఫూర్తిని నేటి తరం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వి నారాయణరెడ్డి,మురళీ, గోపాల్,ఉళ్ళ శంకర్,మన్నే రాఘవేంద్ర, కంజార్ల రవి,విష్ణువర్ధన్, వ్యట గోపాల్,సోములు,మల్లేశం,మనోహర్,మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత

### – నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



**నిర్మల్ అక్టోబర్ 22** ( జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాలతో అవినాష్ కుమార్ ఐపిఎస్ పర్యవేక్షణలో మంగళవారం రోజు భైంసా గ్రామీణ సర్కిల్ పరిధిలోని వానల్పడ్ గ్రామంలో తెల్లవారుజామున భైంసా రూరల్ సిఐ నైలు ఆధ్వర్యంలో భైంసా రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ శ్రీనివాస్ మరియు సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి కాలనీ లో తనిఖీ లు నిర్వహించి తగిన ధ్రువ పత్రాలు లేని 75 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయుటం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నిర్మల్ పోలీసు మీ పోలీస్ లో భాగంగా మీ గ్రామం లో ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన మాకు సమాచారము ఇవ్వాలని , అట్టివారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని సూచించారు.

# ఎరువుల అమ్మకాలను ఈపాస్ యంత్రాలతో నిర్వహించాలి జిల్లా వ్యవసాయ అధికారి..



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ గళం ప్రతినిధి చందుర్తి: రైతులకు ఎరువుల అమ్మకాలను ఈ పాస్ యంత్రాలు ద్వారానే నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం సూచించారు. మంగళవారం చందుర్తి మండలంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు పలు ఎరువుల దుకాణాలను ఆకస్మితంగా తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులను విక్రయించాలని సూచించారు. రికార్డులను ఎప్పటికీ అప్పుడు సక్రమంగా నిర్వహించాలని, రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, ఎరువుల అమ్మకాలను ఈపాస్ యంత్రాల ద్వారానే నిర్వహించాలని సూచించారు.



నాగర్ కర్నూల్ డిస్టిక్ కల్వకుర్తి అక్టోబర్ 22 ప్రతినిధి: ఈరోజు సాయంత్రం గుండూరు శివారులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ను కానిస్టేబుల్ పట్టుకొని విచారించగా ట్రాక్టర్ డ్రైవర్ పేరు సైదులు ఓనర్ పేరు తుమ్మల రామచంద్రయ్య గుండూరు గ్రామ వాసులు అక్రమంగా ఎలాంటి అనుమతి పత్రం లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేయనైనది. కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి

# కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవాలు

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం %ఖ+ఖూ% 67 వ వార్షికోత్సవాలు సందర్భంగా ఈరోజు సిద్దిపేట జిల్లా దులిమిట్ట మండలం విరా బైరాన్ పల్లి గ్రామంలో %ఎన్త్రఎం% గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల బురుజు వద్ద %ఎన్త్రఎం% జెండా ఎగరవేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి %ఎన్త్రఎం% సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బండ కింది అరుణ్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రంగు రవి గౌడ్, శిలె రాములు గౌడ్, జగ్గం జగన్ గౌడ్, పుర్ర కనకయ్య గౌడ్,రంగు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న మేడి ఫౌండేషన్ చైర్మన్

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 22 సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో మంగళవారం ఏరియా హాస్పిటల్ లో ఉన్న వృద్ధులకు మేడి ఫౌండేషన్ చైర్మన్ మేడి కృష్ణ పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని దానిలో భాగంగానే ఈరోజు ఏరియా హాస్పిటల్ లో వచ్చిన పేషెంట్లకు, అడ్మిట్ అయిన పేషెంట్లకు పంపిణీ చేశామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి మా మేడి ఫౌండేషన్ ముందుంటుందని తెలిపారు.




# భగ్గుమన్న కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులు


- కెసీఆర్ ,హరీష్ రావు ,కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం
- రవాణా ఖర్చులు 50 వేల రూపాయలు మాకు అందలేదన్న నిర్వాసితులు
- ఆ డబ్బులు ఎక్కడికి వెళ్లినట్లు
- రచ్చబండకు హరీష్ రావ్ ను ఆహ్వానించిన కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులు



అక్టోబర్ , గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆదివారం మాజీ మంత్రి హరీష్ రావ్ గజ్వేల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ నిర్వాసితుల కోసం ఎంతో చేశాము. కుటుంబానికి 7లక్షల 50 వేల రూపాయలు ఇచ్చామని, 18 సంవత్సరాలు నిండిన వారికీ 250 గజాల ప్లాటు ఇచ్చామని , అలాగే దారి ఖర్చులకు 30 వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు ఇచ్చామని హరీష్ రావు అన్నారు. అందుకు నిరసనగా కొండపోచమ్మ సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడియల్, బహిలింపుర్, తానెదర్ పల్లి నిర్వాసితులు అందరు కలిసి కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ దిష్టిబొమ్మ దహనంచేసి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ హరీష్ రావు మమ్మల్ని మోసం చేశారని నమ్మిన మమ్మల్ని నట్టేట ముంచారని వారు ఎద్దేవా చేశారు. దారి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇస్తే అవి ఎవరి జేబులోకి పోయాయని నిర్వాసితులు అడుగుతున్నారు మీ పార్టీ లీడర్ల జేబులోకి వెళ్ళాయా లేదా ముంపు గ్రామాలలో ఇల్లులు ఖాళీ చేయించినందుకు వారికి ఆ డబ్బులు ఇచ్చారా అని ఎద్దేవా చేశారు. మాకు రవాణా ఖర్చుల కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆ డబ్బులు ఇప్పటికైనా మాకు ఇప్పించాలని హరీష్ రావును నిర్వాసితులు కోరారు. ఒకవేళ ఆ డబ్బులు ఇప్పించకపోతే మేము నిరసన ఉదృతం చేస్తామని నిర్వాసితులు హెచ్చరించారు. ఊర్లో నుండి చాలా సంవత్సరాల క్రితం వెళ్లిన వారికి కూడా ప్లాట్లు ఇల్లులు ఇప్పించారని నిజమైన నిర్వాసితులకు మొండి చేయి చూపించారని వారు బాధ వ్యక్తం చేశారు. ఒంటరి మహిళలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 750000 ఇస్తామని చెప్పి కొంతమందికి ఇంకా ఇవ్వలేదని అలాగే 18 సంవత్సరాలు నిండిన వారికి కూడా నెల రెండు నెలలు తక్కువ ఉన్నా కూడా వారికి ప్యాకేజీ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు టిఆర్ఎస్ నాయకుల బంధువులకు సన్నిహితులకు రోడ్డు పక్కనే ఇల్లులు ఇచ్చి వారికి సహకరించారని, నిజమైన నిర్వాసితులకు వారు ఏం చేయలేదని వారు అన్నారు. మీరు ఏం చేశారని మెయిన్ రోడ్డు కి ఇల్లులు తీసుకున్నారని వారు అడిగారు. వీటన్నిటికీ సమాధానం చెప్పాలని లేకపోతే నిరసన ఉధృతం చేస్తామని నిర్వాసితులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడాల తాజా మాజీ సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ రాజు యాదవ్ శ్యాంసుందర్ రెడ్డి శేఖర్ ప్రభాకర్ గుప్తా కరుణాకర్ గౌడ్ ఎర్రోళ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# మూల మలుపులతో వాహనదారులకు ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ అక్టోబర్ : 22 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామం నుండి చిత్తాపురం వెళ్లే దారి రోడ్డుకు ఇరువైపులా చెట్లలతో మూసుక పోవడం వల్ల ప్రయాణికులకు వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉంది. ఒక వాహనం వస్తే ఇంకో వాహనానికి వెళ్లిపోవాలన్నా చాలా ఇబ్బందికరంగా ఉంది. ఎదురుగా వస్తున్న వాహనం కనపడకుండా ప్రాణాపాయ పరిస్థితులు కనిపిస్తున్నది. కావున అధికారులు పట్టించుకోని రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# మార్పును సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్న మహిళలు 'శక్తి అభియాన్'లో చేరాలి

### అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం

సుగుణక్క ఖానాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 22, ఉట్నూర్:– అదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి అత్రం సుగుణక్క ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకురాలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మార్పును సృష్టించాలనే ఉద్దేశంతో ఉన్న మహిళలు శక్తి అభియాన్ లో చేరాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన ఈనెల 18,19,20 లల్లో ఢిల్లీలోని జవహర్ భవన్ లో జరిగిన శక్తి అభియాన్ జాతీయ కార్యవర్గ సమావేశం విజయవంతంగా పూర్తయిందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ, ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి జిల్లా యూనిట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తెలిపారు. మహిళలకు సాధికారత కల్పించడం, రాజకీయాల్లో వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించడం, సమానత్వం, మార్పు వైపు మార్గం సుగమం చేయడం లక్ష్యంగా భారతీయ యువజన కాంగ్రెస్ నేతృత్వంలోని శక్తి అభియాన్ ఇందిరా ఫెలోషిప్ పని చేస్తుందని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలను బలోపేతం చేయటం కోసమే ఏడాది క్రితం రాహుల్ గాంధీ శక్తి అభియాన్ కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే ఢిల్లీలో మూడు రోజులపాటు జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొని దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళలతో ముచ్చటించి పలు సూచనలు చేశారని పేర్కొన్నారు. ఆదివాసి గిరిజన మహిళలను రాజకీయ రంగంలో ప్రోత్సహించడం, వారిని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడంపై తనతో రాహుల్ గాంధీ ప్రత్యేకంగా చర్చించారని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మహిళలను ప్రోత్సహించడానికి గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలు వేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే 25 శక్తి అభియాన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రాబోవు రోజుల్లో గ్రామ గ్రామాన కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో త్వరలో శక్తి అభియాన్ దేశస్థాయి సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి రాహుల్ గాంధీ ను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. నిజమైన మార్పును సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్న మహిళలు శక్తి అభియాన్ లో చేరాలని కోరారు. మహిళలు రాజకీయాల్లో రాణించటానికి ఈ కేంద్రాలు ఒక వరం లాంటివని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు బండారి కవిత, రాజమ్మ, ఆశమ్మ, కమల, తదితరులు పాల్గొన్నారు.



## కాలుష్య కారక అదాని సిమెంట్ పరిశ్రమ మాకు వద్దు అంటూ ఉరితాళ్లతో కార్మికుల నిరసన

**– కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి**

యాదాద్రి జిల్లా అక్టోబర్ 22: రామన్నపేట ప్రజల ప్రాణాలను హరించే అదానీ సిమెంట్ కాలుష్య కారక పరిశ్రమ వస్తే మా బతుకులకు ఉరే అంటూ అదానీ పరిశ్రమ గేటు ముందు సిఐటియు ఆద్వర్యంలో ఉరితాళ్లతో కార్మికుల నిరసన తెలియజేశారు. మంగళవారం కొమ్మాయిగూడెం, రామన్నపేట పరిధిలో రాబోతున్న అదానీ అంబుజా సిమెంట్ పరిశ్రమ ముందు కార్మికులు ఉరి తాళ్లతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమ వాల్ల మొత్తం ప్రాంతమంతా వాయు నీటి, శబ్ద కాలుష్యం అవుతుందని పలితంగా అస్తమా మరియు గుండె సంబంధిత వ్యాధులు, చర్మ వ్యాధులు వస్తాయని శబ్ద కాలుష్యంతో ప్రజలలో మతిమరుపు వచ్చే ప్రమాదం ఉన్నదని అనేక అధ్యయనాలు తెలియజేస్తున్నాయని తెలియజేశారు. ప్రజల ప్రాణాలకు హాని కలిగించే పరిశ్రమ ఆలోచన ను ప్రభుత్వం ఉపసంహరిచుకోవాలని రేపు జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో రాజకీయాలకు అతీథంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గౌరిగే సోములు,సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బందెల భిక్షం,నాయకులు గాదె నరేందర్,గాదె కృష్ణ,వంగాల మారయ్య,నకిరికంటి రాము,మోటి అంజయ్య,ఏనుగ నరసింహ,రేగు జంగయ్య, గౌరిగ మల్లేశం,రాసాల రమేష్,షానగండ వెంకటేశ్వర్లు,తరిగొప్పుల వెంకట్ రెడ్డి,తన్నీరు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు .



## నారాయణ పేట జిల్లా, మద్దూర్ మండల కేంద్రం లో తెలంగాణ పోరాట యోధుడు కొమురం భీమ్ జయంతి ఘనంగా జరుపుకున్నారు.



తెలంగాణ ప్రజా ఉద్యమ నాయకులు గౌరగళ్ళ కృష్ణ మౌర్య మాట్లాడుతూ.......సాయుధ పోరాటంలో అహర్నిశలు కృషి చేసిన ఘనుడు మరియు ఆదివాసీ మరియు తెలుగు జానపద కథలలో కీర్తించబడ్డాడు, గోండు సంస్కృతి లో భీమ్ ఒక పెన్ను గన్ను వాలే పోరాటం చేసిన వీరుడు మరియు జల్, జంగల్, జామిన్ అనువాదం( నీరు, అటవీ, భూమి )అనే నినాదని రూపొందించాడు ఘనత ను సాదించాడు. ఇది ఆక్రమణ దోపిడీ కి వ్యతిరేకంగా ఒక భావాన్ని చూసిస్తుంది. ఇది ఆదివాసీ ఉద్యమ లా పిలుపు గా స్వీకరించబడింన వారు కొమురం భీమ్ గారు అని అన్నారు. లాలు ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి ఉద్యమం లో కూడా ఆయన కు ఎంతో అనుబంధం ఉంది అన్నారు.దుబాయి కృష్ణ మాట్లాడుతూ ఆసిపా బాద్, సంకెనపల్లి లో జన్మించిన గోండు గిరిజన జాతి లో జన్మించిన ముద్దు బిడ్డ మరియు ఆయన పోరాటాల యోధుడు అని కీర్తించారు.ఈ కార్యక్రమం లో నారాయణ పేట జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు పల్లెర్ల దుబాయి కృష్ణ,జనర్ధాన్ రెడ్డి లెక్షరర్,నర్సాపురం లాలు ప్రసాద్ మహారాజ్, నాగిరెడ్డి పల్లి జిల్లా నాయకులు దాసు, ముస్తాపేట జిల్లా నాయకులు రాము,గౌరగళ్ళ కృష్ణ మౌర్య, లాకాయ పల్లి బాబు, ముద్దిరెడ్డి పల్లి ధన్ రాజ్, పల్లెర్ల సైదాల్, మధు సుధన్ రెడ్డి, గుండుమాల్ వెంకటయ్య, లక్ష్మయ్య,అక్కిన పల్లి గోవిందు,రాజు, బొంబాయి దాసు,సాయి మద్దూర్, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**– గజ్వేల్ సిఐ సైదా అధ్యక్షతన**

**– ముఖ్య అతిథిగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి**

**అక్టోబర్ , గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సీఐ సైదా అధ్యక్షతన ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి హాజరయ్యారు, ఇట్టి కార్యక్రమానికి సెయింట్ మేరీ స్కూల్ , మహాతి స్కూల్, కృష్ణవేణి టాలెంట్, పాఠశాల నుండి సుమారు 150, మంది విద్యార్థులు, పాల్గొన్నారు వారికి పోలీస్ స్టేషన్ కార్యకలాపాల గురించి ఎసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ సిఐ సైదా, ట్రాఫిక్ సిఐ మురళి, రూరల్ సీఐ ముత్యంరాజ్, మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, మత్తు పదార్థాల జోలికి పోకుండా ఉండాలని వాటి వల్ల జరిగే నష్టం గురించి వివరించారు, విద్యార్థినీ విద్యార్థులకు పోలీసుల ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి వివరించారు. పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి తెలిపారు. గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా ఆయుధాల గురించి తదితర అంశాల గురించి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు ఉత్సవంగా విద్యార్థులు పాల్గొన్నారు మరియు సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో మరియు జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వీడియో ఆడియో రూపంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ రూమ్ లో ఉన్న సీసీ కెమెరాలను వాటి వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించడం జరిగింది. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు కమ్యూనికేషన్ విహెచ్ఎఫ్ సెట్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నమూనా డయోగ్రామ్ వేసి రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి. జీబ్రాలయం తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు సంబంధిత స్కూల్ అధ్యాపకులు పాల్గొన్నారు.




## కేజీబీవీలో గల 16 ఖాళీల భర్తీ

**– జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి**

నిర్మల్ అక్టోబర్ 22 నిర్మల్ జిల్లాలోని కేజీబీవీ లలోగల 31 ఖాళీలలో 16 ఖాళీలను కలెక్టర్ అనుమతితో భర్తీ చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిది మంది పిజీసిఆర్టి లు, ఆరుగురు సిఆర్టి లు, మరియు యూఆర్ఎస్ లో ఒక సిఆర్టి మొత్తం 16 ఖాళీలు భర్తీ అయ్యాయని, వీరంతా మంగళవారం రోజు ఆయా కేజీబీవీలలో జాయిన్ కూడా అయ్యారని ఆయన తెలియజేశారు. వీరందరూ చక్కగా పనిచేసి, కేజీబీవీలకు గుర్తింపు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు.



## జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ లను మర్యాదపూర్వకంగ కలిసిన నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్

**నిర్మల్ అక్టోబర్ 22** నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సోమ భీమా రెడ్డి గ మరియు ఈటెల శ్రీనివాస్ నిర్మల్ జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ లను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించడం జరిగింది. త్వరలో ప్రారంభమయ్యే వడ్ల కొనుగోలు కేంద్రాలలో వ్యవసాయదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోళ్లు వేగవంతం చేయాలని అడుగగా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు అని అన్నారు



## కొమురం భీం జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించిన జన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖానాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 22, జన్నారం:- కొమురం భీం జయంతి సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో కొమరం భీమ్ పోరాటం స్ఫూర్తి మరువలేనిది గుర్తు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పాలన చేపట్టి 10 నెలలు పలు అభివృద్ధి పనులను చేపట్టిందని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ 10 నెలలు చేయని నిరుద్యోగులకు పది నెలలలో కాంగ్రెస్ పార్టీ డీఎస్సీ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, కాంగ్రెస్ పార్టీ చేపట్టిందన్నారు. రాష్ట్రంలో ప్రజలకు రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జన్నారం మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముజ్జు మాణిక్యం పట్టణ అధ్యక్షుడు తుమ్మల రమేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు మామిడిపల్లి లింగయ్య, ముత్యం రాజన్న, మహేష్, ఉన్నారు. తిమ్మాపూర్ లో బతుకమ్మ చీరల పంపిణీ బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు అందించే బతుకమ్మ చీరలను మంగళవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో, గ్రామ కార్యదర్శి లావణ్య ఐకెపి, సిసి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ చీరలను డ్వాక్రా గ్రూప్ మహిళలకు మాత్రమే పంపిణీ చేస్తున్నామన్నారు. డ్వాక్రా సంఘాల్లో ఉన్న మహిళలు ఈ చీరలను తీసుకోవాలన్నారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుగులావత్ రవి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జాడి గంగాధర్, ఐకెపి సీఏ లలిత, అంగన్వాడీ టీచర్ జాడీ సంజీవరాణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిందం చంద్రయ్య, రేగుంట ప్రదీప్ కూకటికారి శ్రీనివాస్, గుండ నరసయ్య, కోవా శాంతయ్య, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



## కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



పినపాక ఆర్సీ, అక్టోబర్ 22: మణుగూరు అంబేద్కర్ సెంటర్ నందు ఆదివాసి ముద్దుబిడ్డ పోరాట సమరయోధుడు కొమరం భీమ్ జయంతి సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ... కొమరం భీమ్ ఆశయాలను సమాజం కొరకు పోరాటం చేసి ప్రాణాలు అర్పించినటువంటి పోరాట వీరుడు ఆదివాసి బిడ్డ కొమరం భీమ్. జల్ జమీల్ జంగల్ అనే నినాదం ఏదైతే ఉందో దాన్ని నినాదంగా తీసుకొని భవిష్యత్తులో ఆదివాసులు అంతా కూడా ఐక్యమత్యంతో భవిష్యత్తు కొరకు ముందుకు సాగాలని ఈ రోజున ఆదివాసుల సంఘాల సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని మరొకసారి ఆ మహానుభావుడిని స్మరించుకుంటూ కొమరం భీమ్ కి నివాళులర్పించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమానికి మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సమీక్ష సమావేశం నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం

**– ఎమ్మెల్యే పాయం కి బతుకమ్మలతో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**



**పినపాక ఆర్సీ, అక్టోబర్ 22:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం రేగళ్ల గ్రామ పంచాయతీ, సమత్ బట్టుపల్లి గ్రామ పంచాయితీ లలో అన్ని శాఖల అధికారులతో పంచాయితీ సమీక్ష సమావేశాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులతో ప్రజల సమక్షంలోనే మాట్లాడి ఆయా పంచాయతీ పరిధిలో గల గ్రామలలో ప్రభుత్వం ప్రారంభించిన గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేసారు. అలాగే పంచాయతీలలో నీటి సరఫరా గురుంచి, కరెంటు సమస్యల గురుంచి, ఇరిగేషన్, విద్య, వైద్యం, అన్ని సమస్యలను అధికారుల దృష్టిలోకి తెచ్చి వారం లోగ అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని అదేశించారు. ఈనెల ఆకారిలోగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అలాగే కొత్త ఫ్యామిలీ రేషన్ కార్డు సర్వే జరుగుతుంది అని అర్హులయినా ప్రతీ ఒక్కరికి ఇప్పించే బాధ్యత నాదని అన్నారు. అలాగే ప్రజలకి ఎలాంటి కష్టం రాకుండా అధికారులతో పనులు చేపిస్తూ ప్రభుత్వం చేపట్టే ప్రతీ పథకం అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా చూసుకునే బాధ్యత తనై చూసుకుంటాను అని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యే పాయం కి వినతి పత్రాలు అందజేశారు. తక్షణమే అధికారులు పరిష్కరించాలని ఆదేశించిచారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుసేన్, సమత్ బట్టుపల్లి మాజీ సర్పంచులు పోలేబోయిన తిరుపతయ్య, శ్రీవాణి, బట్టుపల్లి మాజీ సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, మండల నాయకులు ఎర్ర సురేష్, గొగ్గలి రవి, జలగం కృష్ణ, వట్టం చుక్కయ్య, పూనెం బుచ్చయ్య, పడిగ సమ్మయ్య, మోడెపు సాంబయ్య, కరకపల్లి నగేష్, బిజ్జా రామనాథం, బుడుగుల మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా జగ్గయ్య గారి శేఖర్ గుప్త ఏకగ్రీవం

**– పట్టణ శాఖ అధ్యక్షుడిగా అత్తెల్లి శ్రీనివాస్ గుప్త**



**అక్టోబర్ , గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :** గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా జగ్గయ్యగారి శేఖర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పట్టణ శాఖ అధ్యక్షులుగా అత్తెల్లి శ్రీనివాస్ గుప్త ఎన్నిక కాగా, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేతలు గంప శ్రీనివాస్ గుప్త, అయిత రత్నాకర్ గుప్త, జిల్లా అధ్యక్షులు కాచం నవీన్ గుప్త, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ మండల, పట్టణ శాఖ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు ఏకగ్రీవం అవడం సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్యవైశ్యులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అయితే నూతనంగా ఎన్నికైన కార్యవర్గాలు గజ్వేల్ పేద ఆర్యవైశుౄల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు పదవులకు వన్నె తేవాలని ఆకాంక్షించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని స్పష్టం చేయగా, తమపై నమ్మకం ఉంచి మండల, పట్టణ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఆర్యవైశ్యులకు అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ గుప్త, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మంకాల శ్రీనివాస్ గుప్త, సముద్రాల హరినాథ్ గుప్త, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావికంటి చంద్ర శేఖర్ గుప్త పాల్గొన్నారు. గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడుగా జగ్గయ్యగారి శేఖర్ గుప్త, ఉపాధ్యక్షుడు మల్యాల వెంకటేశం గుప్త, ప్రధాన కార్యదర్శిగా సూర ఆంజనేయులు గుప్త, కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం గుప్తలతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడుగా అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, ఉపాధ్యక్షుడుగా అయిత సత్యనారాయణ గుప్త, ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్ గుప్త, కోశాధికారి కొమురవెల్లి రమేష్ గుప్త ఎన్నికకయ్యారు. సలహాదారులు, సీనియర్ నాయకులు సిద్ది బిక్షపతి గుప్త, అత్తెల్లి లక్ష్మయ్య గుప్త, మరుమాముల ఓంకార్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, కొమురవెల్లి శంకరయ్య గుప్త, భద్రయ్య గుప్త, కైలాస ప్రశాంత్ గుప్త, ఉమేష్ గుప్త, సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా 25వ సారి రక్తదానం....

**– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీ చెందిన డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ పోలీస్ శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వహించడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన రక్తాన్ని అందజేస్తూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవడం జరిగిందని తన జన్మదినాన్ని పురస్కరించుకొని 25వసారి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ పోలీసు శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వహించడమే కాకుండా, దేశంలో అత్యున్నత విద్య అయినా జంతు శాస్త్రంలో డాక్టరేట్ ను సాధించడమే కాకుండా,మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలవడం జరిగిందని గతంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం పరమల్ల గ్రామంలో రక్తదాన శిబిరాలను నిర్వహించి 149 మెట్ల రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని,రక్తదాన సేవా కార్యక్రమాలతో పోలీసు శాఖలో ఆదర్శంగా నిలవడం అభినందనీయమని రక్తదాత డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరఫున అభినందనలు తెలియజేశారు.

## ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి..



**రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి:** చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు మరియు విద్యార్థుల హాజరును అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పనితీరును పరిశీలించి మెనూ ప్రకారం ప్రతిరోజు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులను పరిశీలించి పరీక్షలకు పిల్లలను సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. వారి వెంట చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత ఉపాధ్యాయులు గుర్రం బాలకిషన్, కొత్తూరు శ్రీధర్, రాకం రవికుమార్, కాపీల నరేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

**– ఏఐటియుసి నాయకులు నిమ్మటూరి రామకృష్ణ**




**సత్తుపల్లి ఆర్సీ** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం లోని మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్ సున్ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి కనీస వేతనాలు కనీస సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులకు పోషకాహారం అందించాలని చెప్పటం ఏమిటి అని ప్రశ్నించారు ఈరోజు బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశానందుతుంటే కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లగాలకు ఇచ్చే మెనూ చార్జీలుగత నాలుగు మూడు సంవత్సరాలుగా ఏటా పది శాతం పెంచే గత మూడేళ్లగా ఆ పెంచే 10 శాతంశాతం కూడా పెంచలేదని అలాగే బహిరంగ మార్కెట్లో కోడి గుడ్డు ధరలు ఏడున్నర రూపాయలు ఉందని కానీ ప్రభుత్వం మాత్రం ఐదు రూపాయలు ఇచ్చి వారికి వారానికి మూడు కోడి గుడ్లు పెట్టాలని ఆటం ఏమాత్రం అధికారులకు కానీ ప్రభుత్వ పెద్దలకు గాని ఈ విషయాన్ని గమనించగలరని వారు ఈ విధంగా చెప్పారు అలాగే గత విద్యా సంవత్సరం నుంచి పోయిన నెల వరకు 13 నెలల కాలానికి రావాల్సిన కోడిగుడ్లు బిల్లులుఈనెల 31 కల్లా చెల్లించిన ఎడల నవంబర్ ఫస్ట్ తారీకు నుంచి పిల్లలకి కోడిగుడ్డు పెట్టలేమని ఇప్పటికే కోడిగుడ్ల కోట్ల దగ్గర లక్షలాది రూపాయలు అప్పులు పెట్టి ఉండడం జరిగిందని కాబట్టి దీన్ని ఆలోచించి ప్రభుత్వ అధికారులు వారికి రావాల్సినటువంటి ఎగ్ బిళ్ళలు తక్షణమే చెల్లించాలని గత ప్రభుత్వంలో ఇచ్చినటువంటి అల్పాహారం బిల్లును అలాగే తెలంగాణ రాష్ట్ర గవర్నమెంటు ఇస్తున్నటువంటి 2000 వేతనం గత ఐదు నెలలుగా పెండింగ్ ఉందని ఇవ్వాలని అలాగే తొమ్మిది పది తరగతుల మెనూ చార్జీలు కూడా తక్షణమే చెల్లించాలని ఈ సందర్భం ఏఐటీయూసీ మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ కోరారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మధ్యాహ్నం భోజనంకార్మికులకు నెలకి పదివేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని ఈ హామీని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు అలాగే మధ్యాహ్నం వరకు కార్మికులకు గత 22 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని వీరికి గుర్తింపు కార్డులు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు అలాగే మధ్యాహ్నం భోజనం కార్మికులకు కనీస బీమా 10 లక్షల ఇవ్వాలని అలాగే కనీస వేతనం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వేతనాన్ని అమలు చేయాలని అలాగే కార్మికులకు ఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్తుపల్లి మండల కార్యదర్శి తెలగారపు రామారావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తడక మల్ల యోబు మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మహాదేవ లక్ష్మి షేక్ రహీం మున్నీస జెవెంకటలక్ష్మి పూసి సీత సక్కుబాయి శ్రీలక్ష్మి జరీనా అనసూర్య నాగలక్ష్మి సుజాత రాములమ్మ కృష్ణవేణి రత్నమాల సుశీల రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసీ కొమరం భీం జయంతి వేడుకలు




జోగులాంబ గద్వాల జిల్లా త అక్టోబర్ 22 ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు నందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె ఎస్ డి రాజుఆధ్వర్యంలో కొమరం భీం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కొమరం జయంతిని పురస్కరించుకొని ప్రోగ్రాం ఆఫీసర్...మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జాహి రాజులకు వ్యతిరేకంగా పోరాడిన గోండు గిరిజన ఉద్యమ నాయకుడు ఇతడు అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకా లోని సంకేపల్లిలో 1901లో జన్మించారు. జల్ జంగల్ జమిన్ భూమి అడవి నీరు మాదే అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడు. 1928 నుంచి 1940 వరకు రణభేరి మోగించిన కొమరం భీం నైజాం సర్కారు గుండెల్లో సింహస్వప్నంగా మారిన పోరాటయోధుడు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత అయన గుర్తుగా ఆసిఫాబాద్ జిల్లా కు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గా పేరు పెట్టారు. అని సందేశమిచ్చారు.. ఇట్టి కార్యక్రమంలోకళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె ఎస్ డి రాజు, మరియు అధ్యాపక బృందం రాజగోపాల్, భరత్, రంగస్వామి, మహేష్,విష్ణు, అంజి, శ్రీజ,సుప్రజ,గోపాల్,రమేష్,మోహన్ నర్సింహులు,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పక్షి ప్రేమికుడు, సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్ జన్మదిన వేడుకలు.

**నిర్మల్ అక్టోబర్ 22,** పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేశ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన కూతురు జక్కుల శ్రీ హరిణి తన ప్యాకెట్ మనీ డబ్బులతో నిర్మల్ లో గల కొండాపూర్ లోని మానసిక వికలాంగుల (శాంతినికేతన్) స్కూల్ పిల్లలకు కాపీలు, పెన్నులు, పెన్సిళ్ళు, బ్రెడ్ పాకెట్స్ మరియు బాల సదనం లోనీ నిరాదరణ పిల్లలకు అరటి పండ్లు, బ్రెడ్ పాకెట్స్ ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమం లో సామాజిక కార్యకర్త లు జక్కుల వెంకటేశ్, సేరే రమణ, సేరే వ్యాస్, జక్కుల శ్రీహరిణి, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## పోతపల్లిలో పొలం బాట

**లక్షెట్టిపేట తేది 22** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట టౌన్ లక్షెట్టిపేట మండలంలోని పోతపల్లి గ్రామంలో విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని రైతులతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట ఏఈ గణేష్ మాట్లాడుతూ...రైతు ప్రమాదాలకు గురికాకుండా పలు సలహాలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో పోతపల్లి లైన్మెన్ మల్లేష్.జూనియర్ లైన్మెన్ రంజిత్ లైను ఇన్స్పెక్టర్లు. రైతులు పాల్గొన్నారు




## భీమారం నూతన ఎస్ ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు.

అక్టోబర్ 22, మంచిర్యాల జిల్లా, భీమారం మండల ప్రతినిధి, మంత్రి గజానంద్. భీమారం మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన కె. శ్వేత ను స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాయిని శ్రీకాంత్,ఉపాధ్యక్షులు కాసిపేట రవి,గౌరవాధ్యక్షులు పోగుల మల్లేష్,జనరల్ సెక్రటరీ గొల్లపల్లి మహేష్,జాయింట్ సెక్రటరీ నూతి నాగరాజు,కోశధికారి నంది శివకుమార్,మరియు కార్యవర్గ సభ్యులు మంత్రి గజానంద్, నాంపల్లి చంద్రశేఖర్, పాల్గొన్నారు



## నిర్మల్ ఏరియా హాస్పిటల్ లో కరెంటు షాక్ తో దగ్ధమైన వార్డులను పరిశీలించిన బి జె ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ అక్టోబర్ 22 నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో షాట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైన వార్డ్ లను పరిశీలించిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో జిల్లా పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి....

**– దాతలు గ్రంథాలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి.**

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి బాలమ్మ గ్రంథాలయాల ఆధునీకరణ అభివృద్ధిలో భాగంగా గ్రంథాలయ సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రీడింగ్ రూమ్స్ స్థాపనలో భాగంగా సూర్యాపేట జిల్లాలోని మునగాల మండల పరిధిలోని మాధవరం, విజయ రాఘవాపురం ,రేపాల, గ్రామాలలో ఇప్పటికే దాతల చేత నిర్మించినటువంటి భవనాలలో రీడింగ్ రూమ్స్ కు సరిపడా వసతుల కల్పన పరిస్థితులను సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి బాలమ్మ పరామర్శించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయాలను గ్రామ గ్రామాలకు తీసుకపోవాలనే అంశంలో ప్రభుత్వం సూచన మేరకు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, పాఠకులకు అందుబాటులో ఉండి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండి దాతల ద్వారా నిర్మించిన భవనాలలో రీడింగ్ రూమ్స్ ఏర్పాటు కి సిద్ధం చేసి ప్రతిపాదన పంపిస్తామని వారు అన్నారు. అలాగే గ్రంథాలయ అభివృద్ధికి దాతల సహకారం, తోడ్పాటుతో గ్రంథాలయ అభివృద్ధి పథంలో ముందుకు తీసుక పోతామని అన్నారు. అనంతరం శాఖ గ్రంథాలయం మునగాల లోని రికార్డులు పరిసర ప్రాంతాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి దేవబత్తిని లలితాదేవి , ఆయా గ్రామాలలోని పెద్దలు ,రీడర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిపో పరిధిలో కమర్షియల్ షాపులకు టెండర్ల ఆహ్వానం

**– సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి**

**సత్తుపల్లి ఆర్ సి** సత్తుపల్లి డిపో పరిధిలోని సత్తుపల్లి, వి.య్యం బంజర, అశ్వరావుపేట బస్టాండ్లలో ఉన్న కమర్షియల్ షాపులకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి బస్టాండ్ లో ఉన్న 13 షాపులకు (ఏ క్లాస్) ఆన్లైన్ ద్వారా టెండర్లను ఆహ్వానించినట్లు తెలిపారు. అదేవిధంగా అశ్వరావుపేటలో4 షాపులకు,(బి క్లాస్ ) వి ఎం బంజర లో నాలుగు షాపులకు (బి క్లాస్) మ్యానువల్ అప్లికేషన్ ఆఫీస్ పనివేళల్లో ఆఫీస్ సూపర్డెంట్ కి సమర్పించవలెను. ఆసక్తి కలవారు నేటి నుండి నవంబర్ 6 తేదీ వరకు అధికారిక వెబ్సైట్ %ఱస్త్రంతీష్.వశ్రీఖఅస్త్రుఋ.స్త్రశీజ.ఱఅ,(ఞవఅఎవతీం%) లొ టెండర్ వేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9963507506,9866619189 లను సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు

## ఘనంగా కొమురం భీమ్ జయంతి



ఖానాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 22, ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కొమురం భీమ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం కేంద్రంలోని కొమరం బీం విగ్రహం కి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొద్దుటూరి సతీష్ రెడ్డి మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ నిజాం కాలంలో కొమురం భీమ్ చేసిన పోరాటం, జల్ జంగిల్ జమీన్ అనే నినాదం తో పోరాట స్ఫూర్తి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రమేష్ వర్మ, జిల్లా నాయకులు శాంతాన్ రెడ్డి, కడెం మండల నాయకులు ముస్కు రాజు, రమేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రెంకల శ్రీనివాస్, తాళ్ల పెల్లి రమేష్, రహీమ్, బొడ్డు గంగన్న, లక్ష్మన్, కమలాకర్, దుర్గం రాజేష్, వెంకటి, రాజేశ్వర్, లచ్చన్న, గంగన్న, బ్రహ్మ చారి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేసి అభివృద్ధి చేయడమే నా అంతిమ లక్ష్యం

**– బి జె ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



నిర్మల్ అక్టోబర్ 22 సారంగాపూర్ మండలం జాం గ్రామం నుండి బోరింగ్ తండా వరకు రూ. 3 కోట్ల 20లక్షల తో నూతన బి టి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అలవికాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికలలో ఎన్నో హమిలిచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదు అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేసి అభివృద్ధి చేయడమే నా అంతిమ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపల్లి గ్రామంలో ఆదివాసి ముద్దుబిడ్డ కొమరం భీం జయంతి వేడుకలు.

క్టోబర్ 22, మంచిర్యాల జిల్లా, భీమారం మండలం ప్రతినిధి, మంత్రి గజానంద్. భీమారం మండలంలోని బూరుగుపల్లి గ్రామం లో ఆదివాసి ముద్దుబిడ్డ, జల్ జంగల్ జమీన్ అని నినదించి, ఆదివాసి హక్కులకై అలుపెరుగని పోరాటం చేసిన కొమరం భీం జయంతి వేడుకలను ఆదివాసి, కోయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోర్థిక మారయ్య,పేదం బాపు, శిడం అశోక్,మడే మల్లేష్,పేదం విఘ్నేష్,తలండి రవితేజ,శిడం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



https://epaper.vasthavatelangana.com

బుధవారం, 23 అక్టోబర్, 2024

# వాస్తవ తెలంగాణ

8

## పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

- ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి
- హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి
- బీసీ విద్యార్థి సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి
- పచ్చిపాల రామకృష్ణ యాదవ్



కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండలం.అక్టోబర్ 22 పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నడిగూడెం తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రూ. 4,500 కోట్ల ఫీజు బకాయలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ఫీజు బకాయిలు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, పై చదువుల కొరకు కాలేజీ యాజమాన్యాల దగ్గరికి సర్టిఫికెట్ కోసం వెళ్తే, ఫీజు రియంబర్స్ మెంట్ రాలేదు.పీజు డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకపోవాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి, నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచి హాస్టల్ లకు పక్క భవనాలు నిర్మించాలని రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ సరితకు విద్యార్థులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలొ వంశీ శ్రీధర్ శ్రీపతి యశ్వంత్ లింగా నాయక్ బన్నీ గణేష్ గోపి నాగరాజు వరుణ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు....

## బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి కలెక్టరేట్ ముట్టడి

- వేలాది మంది విద్యార్థులతో దద్దరిల్లిన కలెక్టరేట్
- పోలీసులకు విద్యార్థులకు తోపులాట రణరంగంగా మారిన కలెక్టరేట్: పల్లగొర్ల మోదీ రాందేవ్






**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి అక్టోబర్ : 22** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కలెక్టరేట్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి 7,500 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలి. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముట్టడించిన వేలాది మంది విద్యార్థులు రాలిగా వచ్చే తరుణంలో పోలీసులకు విద్యార్థులకు తోపులాటతో కలెక్టరేట్ రణరంగంగా మారింది. ముఖ్య నాయకులతో డిప్యూటీ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలి చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి జీవో నెంబర్ 29 ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి స్కైవర్లు, ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కోనడని డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు డబ్బులు ఇవ్వడానికి ఉండవా మూసిల మురికి తీయడానికి 1లక్ష 50 వేల కోట్ల రూపాయల ఉంటాయి. భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు. ఎన్నికల ముందు హామీలు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతులకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణయ్య అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి తొక్కింది వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తి ఫీజులను భరించాలి. ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి, స్కాలర్షిప్లు 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి. అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి, కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి. ఐఐటి, ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి. పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేని యెడల ధర్నాలు రాస్తారోకోలు బంద్ లు చేసి బస్సులు దాహనం చేస్తాం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో వట్టెం మధు , కరుణాకర్ రెడ్డి, ఎత్తరి చందు, భూక్య బాలాజీ నాయక్, నల్ల గుణవర్ధన్, విజ్ఞాన్, జస్వంత్, ఉపేందర్, మనసా, శంకర్, నవీన్, వాసు, శిరీష, రమాదేవి ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఘనంగా గ్యార్వీ పండుగ వేడుకలు



నాగర్కర్నూల్ డిస్ట్రిక్ట్ కల్వకుర్తి అక్టోబర్ 22 :అన్ని దానాలలో కెళ్ళ గొప్ప దానం అన్నదానమని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి.పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,లు పేర్కొన్నారు. గ్యార్వీ పండుగ పురస్కరించుకొని మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని జెఎన్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,సీఐ నాగార్జున,పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యార్వీ మాసంలో ముస్లీం సోదరులు కుల మతాలకతీతంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అంతకంటే ముందు జేఎన్ యూత్ సభ్యులు కూరగాయల మార్కెట్ రోడ్డు నుండి భారీ ర్యాలీతో పట్టణంలోని మహబూబ్ సుభాని దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్,ఎస్పై మాధవరెడ్డి,కౌన్సిలర్లు షానవాజ్ ఖాన్,షేక్ ఏజాస్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్,నాయకులు మసూద్,రేష్మ బేగం,ఖాదర్, జమ్ముల శ్రీకాంత్, నంతుయాదవ్,జేఎన్ యూత్ సభ్యులు జహీర్,సాజిద్, మహమూద్,ఇంతియాజ్,సల్లు,ఇలియాస్,ఫిరోజ్,సొహెల్, షారు,రియాజ్,షఫీ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నిక



**ఆలేరు//** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ గా ఎన్నికైన సముద్రాల ఐడియా శ్రీనివాస్. నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మలగారి శ్రీనివాస్ గారికి నియామకానికి సహకరించిన జిల్ల ప్రధాన కార్యదర్శి బెజగం సంతోష్ గారికి ఐడియా శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు

## అస్తమయం లేని రవికిరణం కొమురం భీమ్



**అక్టోబర్ 22,మంచిర్యాల జిల్లా ప్రతినిధి,**జి.సదానందం. చరిత్ర పుటలను నెత్తుటి సిరాలతో లిఖించిన రక్తవర్ణ బావుటం.. నిజాం గుండెల్లో నిప్పుల ఉప్పెనలా ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమ లావా కెరటం.. అలుముకున్న నిరంకుశ చీకట్లను తరుముకుంటూ,తురుముకుంటూ ఉద్భవించిన అభ్యుదయ రవి కిరణం..జల్ జంగల్ జమీన్ అంటూ నినదించి మన్యం బ్రతుకుల్లో మార్పు కోసం భరణంగా ఇచ్చిన అతని మరణం..గోండు సమాజాన్ని ఫిరంగి గుండులా మార్చి నిజాం సర్కార్ అన్యాయాన్ని ఎండగట్టిన దండనాయకుడు, ఆదివాసీ ఆపద్బాంధవుడు,గోండు బెబ్బులి కొమరం భీమ్ జయంతి వేడుకలు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఆనాడు అసిఫాబాద్ వాసులను పీడిస్తున్న నిజాం సర్కార్ కి ఎదురు తిరిగి గెరిల్లా పోరాటాలకు ఆదివాసీలను సిద్ధం చేసి తిరుగు బాటు ఉద్యమాన్ని చేసి రజాకార్లకు కంటిమీద కునుకు లేకుండా చేసాడు.సైన్యం తూటాలకు భీమ్ నేలకొరిగినప్పటికీ ఆయన రగిలించిన పోరాటస్ఫూర్తి ప్రభుత్వంలో మార్పు వచ్చేలా చేసింది.ఇప్పటికీ ఆదివాసీలకు మార్గదర్శిగా కొమరం భీమ్ తలుచుకుంటూనే ఉంటారు. నిస్వార్థమైన పోరాటానికి,నిజమైన నాయకత్వానికి,నిలువెత్తు నిదర్శనం,అస్తమయం లేని రవికిరణం కొమురం భీమ్.

## రేవంత్ సర్కార్ విద్య వ్యవస్థకు అధిక ప్రాధాన్యత

- యువత ఉపాధి కల్పనకై కంకణం కట్టుకున్న కాంగ్రెస్ సర్కార్
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**అక్టోబర్ , గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగింది. స్కూల్లలో కనీస సౌకర్యాలు, ఉపాధ్యాయ నియామకాల విషయంలో నీలక్ష్యంగా వ్యవహరించింది. కానీ రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి టేట్టు, డిఎస్సి నిర్వహించి ఆలస్యం చేయకుండా ఉపాధ్యాయ నియామకం చేయడం జరిగింది. అలాగే ఇరవై ఐదు ఎకరాల భూ స్థలంలో సకల హంగులతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను బడుగు బలహీన వర్గాల పిల్లల చదువు లకై నాణ్యమైన విద్యతోపాటు క్రీడ నైపుణ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటమే కాకుండా అన్ని వర్గాల పేద పిల్లలు చదువుకునే విధంగా ప్రోత్సహించాలనే సంకల్పంతో ముందుకు సాగుతుంది. అలాగే గత ప్రభుత్వంలో గ్రూప్స్ ఎగ్జామ్స్ ఎప్పుడు కూడా సరిగా నిర్వహించలేకపోయారు. పేపర్ లికెజ్ చేయడం కోర్టుల్లో కేసులు వేయించి వాయిదాలు వేయించడం నిరుద్యోగ యువత జీవితాలతో చేలగాటం ఆడింది బిఆర్ఎస్ పార్టీ. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వంలో అన్ని షెడ్యూల్ ప్రకారం అన్ని ఎగ్జామ్స్ నిర్వహిస్తుంటే దానిని చూసి ఓర్వలేక గ్రూప్ వన్ ఎగ్జామ్ పై ప్రతిపక్షాలు రచ్చ చేయడం చూస్తుంటే వారికి తెలంగాణ యువతపై ఉన్న గౌరవం మంట కలుస్తుంది. మీ పద్ధతి ఇలాగే కొనసాగితే తెలంగాణ యువత మిమ్మల్ని తగిన బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు, గుంటుకు శ్రీను, అందిపూర్ బలగౌడ, అంధీపూర్ ప్రభాకర్, డప్పు గణేష్, శ్రావణ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన రైతు భరోసా ను అమలు చేయాలి

- రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలి
- రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేయాలి



**కొమురవెల్లి (అక్టోబర్ 22) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ కొమరవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు మంగళవారం రోజున గురువన్న పేట సిపిఎం పార్టీ శాఖ మాసభకు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం జరిగిన మహాసభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతు భరోసా కింద ప్రతి రైతుకు ఎకరాకు 15000 రూపాయలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఏ ఒక్క రైతు ఖాతాలో కూడా డబ్బులు జమ చేయలేదని రేవంత్ రెడ్డి సర్కారు రైతులను మోసం చేస్తుందని, రైతులకు రెండు లక్షల వరకు బ్యాంకు రుణాలు మాఫీ చేస్తానని చెప్పి అనేక కొర్రీలు పెడుతూ 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణాలు మాఫీ చేసి రైతులను దగా చేస్తుందని ఆయన మండిపడ్డారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు రుణమాఫీ డబ్బులు వారి ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఎన్నికలకు ముందు ఇచ్చిన మరో వాగ్దానం సన్నాయి దొడ్డి ఈ వడ్లకు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న రకం వడ్లకే బోనస్ ఇస్తామని మాట తప్పుతుందని ఆయన మండిపడ్డారు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే ప్రజలను రైతులను ఏకం చేసి సమస్యలు పరిష్కారమయ్యే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు గురవన్నపేట గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్య సిసి రోడ్లు అన్ని వార్డుల లో పోయాలని ఆయన డిమాండ్ చేశారు గురువన్న పేట ఫారెస్ట్ లోపల నుండి నుండి బబ్బాయిపల్లి రోడ్డు వరకు తారు రోడ్డు వేయాలని వారు అన్నారు అనంతరం సిపిఎం పార్టీ గురువన్నపేట శాఖ కార్యదర్శిగా తడకపెల్లి శ్రీనివాసుని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ శాఖ మహాసభలో సిపిఎం జిల్లా నాయకులు తాడూరి రవీందర్ మరియు మండల నాయకులు తేలు ఇస్తారి, గ్రామ నాయకులు కృష్ణ అన్నె బోయిన ఐలయ్య ఎల్లయ్య చర్ల బిక్షపతి కనకయ్య గౌడ్ బరిగే రాములు కురుమ యాదగిరి తేలు చంద్రం బచ్చలి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్లా నూతన అధ్యక్షులు గా మ్యాకల పర్శరాములు నియామకం..

**రాజన్న సిరిసిల్ల జిల్లా** మంగళవారం హైదరాబాద్ లో జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు %=% కృష్ణయ్య ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మ్యాకల పర్శరాములుకి రాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గా నియామక పత్రం అందచేశారు. ఇట్టి కార్యక్రమం లో జాతియ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ బుజ్జ కృష్ణ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గురిగే మల్లేష్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్ మరియు జోగాపూర్ గ్రామానికి చెందిన బీసీ నాయకులు యాస స్వామి, మారుపాక సతీష్, గాజుల మోహన్ పాల్గొన్నారు. నూతనంగా నియామక పత్రం తీసుకున్న మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ బీసీ ల అభివృద్ధి కోసం కృషి చేస్తానని మరియు బీసీ కులగనన కోసం కృషి చేస్తానని తెలిపారు మరియు నా అధ్యక్ష ఎన్నికకు సహకరించిన పెద్దలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియచేసారు.

## ప్రారంభానికి పీ.హెచ్.సీ. సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..

- చందుర్తి పీ.హెచ్.సీ నూతన భవన పనుల పరిశీలన..
- రుద్రంగి కే.జీ.బీ.వీ. ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో పీ హెచ్ సీ నూతన భవన తుది దశ పనులు పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తిలో రూ. 1 కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులను రోడ్స్ అండ్ బిల్డింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టగా, కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవనంలోని అన్ని గదులు, ఆవరణను పరిశీలించారు. దవాఖాన ఆవరణను మొత్తం శుభ్రం చేయించాలని ఎంపీడీఓను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భవనంలో తుది దశ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పాత భవనం నుంచి నూతన భవనంలోకి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యాధికారి సంపత్ కు సూచించారు. విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలి...విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని టీచర్లను కలెక్టర్ ఆదేశించారు. రుద్రంగిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. వారిని వివిధ సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. అనంతరం కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు. మంగళవారం మెనూ ప్రకారం ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాలయానికి ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ కు విద్యాలయం బాధ్యులు విన్నవించారు. ఈ పర్యటనలో ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ రమేష్ కుమార్, టీచర్ వనిత తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా బీసీ జాగృతి సేన అధికార ప్రతినిధి శ్రీధర్ నియామకం



ఖానాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 22, జన్నారం:- బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, తెలంగాణ బిసి జాగృతి సేన అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ రాష్ట్ర కమిటీ మేరకు, రాష్ట్ర బీసీ జాగృతి సేన ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్, ఉత్తర తెలంగాణ జోన్ పరిధి ఇంచార్జ్ జంగం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల రమేష్ గౌడ్ సమక్షంలో మంగళవారం ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలానికి చెందిన దండవేణి శ్రీధర్ ముదిరాజ్ కు మంచిర్యాల జిల్లా బీసీ జాగృతి సేన అధికార ప్రతినిధి నియామక పత్రం అందజేశారు. బీసీల ఐక్యత కోసం బీసీల రిజర్వేషన్ల కోసం బీసీల కార్పొరేషన్ల కోసం బీసీల జన గణన కోసం బీసీల ఓట్ల కోసం సీట్ల కోసం ప్రభుత్వానికి తెలుపుతామన్నారు. రాజ్యాధికారం వైపు ప్రయాణిద్దాం బీసీలం ఐకమత్యంగా ఉందామని శ్రీధర్ తెలిపారు. మంచిర్యాల జిల్లా లోనే బీసీ జాగృతి సేన అన్ని మండలాల అధ్యక్షులు కి, ప్రధాన కార్యదర్శులకు గ్రామస్థాయి బిసి నాయకత్వానికి దేశ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీలు ఏకతాటిపైకి వచ్చి ఒకే మాటపై నిలబడి శాంతియుత పోరాటాలు చేస్తే బీసీల హక్కులు సాధించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794